# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 328 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 30 మార్చి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 328 30-03-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు



- తరువాయి 2లో..

## అమరావతి బిల్లుపై కేంద్రం ముందడుగు..

## అమిత్ షాతో వెంకయ్య కీలక చర్చ!



**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అంశంపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మరోసారి కీలక చొరవ తీసుకున్నారు. ఆదివారం ఆయన ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతి బిల్లుకు మోక్షం కలిగించేలా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణ చేయాలని

- తరువాయి 2లో..





# భవిష్యత్ టిడిపిదే..

- కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన
- ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి
- పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు

**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిందన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019-24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లకే పదవులు ఇస్తామని,

- తరువాయి 2లో..









## రికార్డులు సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా

# టీడీపీతోనే సాధ్యం

## మంత్రి నారా లోకేశ్

**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అని, రికార్డులు సృష్టించాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. జెండా మోసే కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలని, వారిని కాపాడుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, అధినేత చంద్రబాబు దేశానికి చేసిన సేవలను లోకేశ్ గుర్తుచేశారు. "ఎన్టీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే రోజంతా పడుతుంది. చంద్రబాబు గారికి 75 ఏళ్లు వచ్చినా, ఆయన పనితీరు 25 ఏళ్ల యువకుడి వేగంతో (స్పీడ్ 25) ఉంటుంది" అని కొనియాడారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయడంలో, దళితుడిని లోక్‌సభ స్పీకర్‌గా నిలబెట్టడంలో చంద్రబాబు దార్శనికత గొప్పదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "క్లేమోర్ మైన్లకే భయపడని రక్తం మాది. అలాంటిది అక్రమ కేసులకు భయపడతామా? టీడీపీ అడ్రస్ లేకుండా చేస్తామన్న వాళ్లే ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గ్రామ స్థాయి నుంచి పొలిట్‌బ్యూరో స్థాయికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు అహంకారం వీడి ప్రజలతో మమేకం కావాలని, లేదంటే గత పాలకుల గతే పడుతుందని హితవు పలికారు. మాజీ సీఎం జగన్‌పై లోకేశ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "జగన్‌కు 'క్రెడిట్ చోరీ డిజార్డర్' అనే వింత వ్యాధి వచ్చింది. అందుకే ఇతరుల కష్టాన్ని తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఆయన ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలి" అని ఎద్దేవా చేశారు. 2024లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతోందని లోకేశ్ తెలిపారు.

**పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించిన చంద్రబాబు**

మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

- తరువాయి 2లో..

## రాష్ట్రమంతటా పసుపు పండుగ..

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులు పండుగలా జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

- తరువాయి 2లో..

# 'సొంతింటి' సంతోషం

- మలివిడతగా 2.5 లక్షల గృహ ప్రవేశాలు
- రేపు సూళ్లూరుపేటలో ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 21 నెలల్లో 5.50 లక్షల మంది పేదలకు ఇళ్ల అందజేత
- తిరుపతిలో పీ4 వార్షికోత్సవంలో పాల్గొననున్న సీఎం



**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోన్న ప్రజాప్రభుత్వం మరోసారి సామూహిక గృహప్రవేశాల ద్వారా పేదలకు ఇళ్ల పంపిణీ చేపట్టనుంది. రెండో విడత ఇళ్ల పంపిణీలో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 2.5 లక్షల గృహ ప్రవేశాలను ఘనంగా నిర్వహించనుంది. తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గంలో సోమవారం జరిగే సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిస్తారు.

ల21 నెలలు... 5.50 లక్షల ఇళ్లుల

కూటమి అధికారంలోకి వచ్చాక ఈ 21 నెలలో రెండోసారి ప్రభుత్వం ఇళ్ల పంపిణీ చేస్తోంది. గతేడాది నవంబర్‌లో రాయచోటి నుంచి 3 లక్షల ఇళ్లను రాష్ట్ర వ్యాప్తంగా

- తరువాయి 2లో..

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం:

## టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు



**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు 'తెలుగువారి ఆత్మ గౌరవం' అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని పవన్ కల్యాణ్ గుర్తు

- తరువాయి 2లో..

## ఆకివీడులో రామాలయాన్ని

# పునర్నిర్మిస్తాం..

## రఘురామ కీలక ప్రకటన

**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

షార్ట్స్‌లో చూడండి

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక ప్రకటన చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయాన్ని పునర్నిర్మించనున్నట్లు తెలిపారు. ఇటీవల శ్రీరామనవమి రోజున తనపై దాడికి యత్నం జరిగిన ప్రదేశంలోనే ఈ ఆలయాన్ని అత్యంత





- తరువాయి 2లో..

## పిహెచ్‌సి వైద్యుల నియామకాలకు

# రేపటి నుంచి కౌన్సెలింగ్

**అమరావతి మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) మెడికల్ ఆఫీసర్లు, బోధనాస్పత్రుల్లో ట్యూటర్ల కేటగిరీల్లో ఎంపికైన వారికి నియామకాలకు సంబంధించిన కౌన్సెలింగ్ సోమవారం నుంచి ప్రారంభం కానుంది. మొత్తం 638 పోస్టులకు ఎంపిక చేసిన వారి జాబితాను ఇటీవల వైద్యారోగ్యశాఖ నియామకాల బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల భర్తీని తొలిసారి ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించబోతున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంబిబిఎస్ అర్హతతో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఎంపికైన వారికి అత్యంత పారదర్శక విధానంలో ఈ పోస్టింగులను ఇస్తున్నామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఉన్న పోస్టులు మినహాయించి మిగిలిన 611 వైద్యుల నియామక పోస్టింగు ఉత్తర్వులను ఆటోమేటిగ్గా ఆన్‌లైన్ ద్వారానే ఇస్తామని తెలిపారు. ఆస్పత్రుల వారీ ప్రకటించిన పోస్టులన్నింటికీ ప్రాధాన్య క్రమంలో అభ్యర్థులు ఎక్కువ ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉందని తెలిపారు. అభ్యర్థులు

- తరువాయి 2లో..

## అంగన్వాడీల్లో 'తొలిముద్ద'..

## ప్రారంభించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల పౌష్టికాహార లోపాన్ని రూపుమాపే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక పథకానికి శ్రీకారం చుట్టింది. 'తొలిముద్ద' పేరుతో అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం అసెంబ్లీ ప్రాంగణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద అంగన్వాడీ చిన్నారులకు ప్రతిరోజూ ఉదయం ఉప్మా, కిచిడీ వంటి రెడీ-టు-కుక్ మిక్స్ తో కూడిన అల్పాహారం అందిస్తారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఆహార భద్రత ఉందని, కానీ అందరికీ పౌష్టికాహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డ, తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచే పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఆరేళ్ల లోపు పిల్లలకు సమతులాహారం అందితేనే వారి మానసిక ఎదుగుదల సక్రమంగా ఉంటుందని, ఈ లోపం కారణంగానే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని

- తరువాయి 2లో..

## వటపత్రశాయి

## అలంకారంలో శ్రీరాముడు

**ఒంటిమిట్ట మార్చి 29 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఒంటిమిట్ట కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం వటపత్రశాయిగా రాముడుని అలంకరించారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు ఆకట్టుకున్నాయి. శ్రీరాముడికి అడుగడుగునా యాత్రికులు కర్పూరహారతులు అందించారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుక నిర్వహించనున్నారు. రాత్రి ఏడు గంటల నుండి భజన బందాల కోలాటాల నడుమ పురవీధుల్లో వాహనసేవ జరిగింది. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు, అధికారులు మరియు విశేష సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

**1న కల్యాణానికి సిఎం చంద్రబాబు రాక**

ఏప్రిల్ 1న నిర్వహించే కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు

- తరువాయి 2లో..

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక



# వినూత్న రీతిలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం...

, (అమరావతి): తెలుగురాష్ట్రం ప్రతినిధి

ంతెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసారి వినూత్న పంథాలో, కార్యకర్తలకే అగ్రతాంబూలం ఇస్తూ పార్టీ అధిష్టానం ఈ సభను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ ఆవిర్భావ సభను "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని ప్రతిబింబించేలా నిర్వహించడం విశేషం. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై కూర్చోబెట్టి గౌరవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వంటి సీనియర్ నేతలు సభికుల మధ్యలో ఆశీనులయ్యారు. గత ప్రభుత్వ హయాంలో వేధింపులు ఎదుర్కొన్న వారికి, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారికి ఈ వేదికపై ప్రాధాన్యం ఇచ్చారు. సభా నిర్వహణ బాధ్యతలను యువ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు పార్టీతో తమకున్న అనుబంధాన్ని, తాము చేసిన సేవను భావోద్వేగంతో పంచుకున్నారు. తమ లాంటి సామాన్య కార్యకర్తలను గౌరవించే ఏకైక పార్టీ టీడీపీనేనని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.













## తెలుగుదేశం 44 ఏళ్ల ప్రస్థానం.. కార్యకర్తలే పార్టీకి ఊపిరి : పల్లా శ్రీనివాసరావు

తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని నిలబడటానికి కార్యకర్తల త్యాగాలే కారణమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని, వారి చెమట చుక్కల ఫలితంగానే నేడు పసుపు జెండా రెపరెపలాడుతోందని కొనియాడారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు ఉద్వేగభరిత ప్రసంగం చేశారు.

**కార్యకర్తలే పార్టీకి ప్రాణం**

పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సామాన్య కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి గౌరవించడం టీడీపీ గొప్పతనానికి నిదర్శనమని పల్లా అన్నారు. "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని తమ పార్టీ నిజం చేసిందని చెప్పారు. 44 ఏళ్ల ప్రస్థానంలో పార్టీ నిలబడిందంటే అది కేవలం కార్యకర్తల వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. టీడీపీ కార్యకర్తల గుండెచప్పుడు లేకపోతే ఈ ఉద్యమమే లేదని ఆయన పేర్కొన్నారు.

**ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు బాటలు**

1982కు ముందు రాజకీయాలు ఒక వర్గానికే పరిమితమయ్యాయని, పేదలు, రైతులు రాజకీయాల్లోకి రావాలంటే ఎగతాళి చేసేవారని పల్లా గుర్తుచేశారు. అణగారిన వర్గాల ఆవేదన నుంచి పుట్టిన ఎన్టీఆర్, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటడమే కాకుండా, సామాన్యులకు రాజకీయ అధికారాన్ని అందించారని కొనియాడారు.

ఎన్టీఆర్ స్థాపించిన సిద్ధాంతాలను, ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. నీతి, నిజాయతీతో పనిచేస్తే సామాన్య



కార్యకర్తకు కూడా పార్టీలో ఉన్నత స్థాయి లభిస్తుందనడానికి తానే ఒక నిదర్శనమని అన్నారు. అలాగే, తన తండ్రికి ఎన్టీఆర్, చంద్రబాబు ఇచ్చిన గుర్తింపును గుర్తుచేసుకున్నారు.

**లోకేశ్ నాయకత్వం.. భవిష్యత్తుకు భరోసా**

పార్టీ భవిష్యత్తు గురించి ప్రస్తావిస్తూ, యువనేత నారా లోకేశ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. "మన భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదు. 'యువగళం' పాదయాత్ర ద్వారా తన సత్తాను ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు లోకేశ్. మనల్ని సమర్థవంతంగా నడిపించే నాయకత్వం మనకుంది. కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను, చంద్రబాబు అనుభవాన్ని అందిపుచ్చుకుని పార్టీని ముందుకు నడిపించే సత్తా, సమర్థత లోకేశ్ కు ఉన్నాయని, పార్టీ భవిష్యత్తుకు ఆయన నాయకత్వమే శ్రీరామరక్ష అని పల్లా బలంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## అమరావతి బిల్లుపై కేంద్రం ముందడుగు.. అమిత్ షాతో వెంకయ్య కీలక చర్చ!

ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు గట్టిగా కోరారు. రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వెంకయ్య నాయుడు నొక్కిచెప్పారు. అమరావతికి చట్టపరమైన రక్షణ కల్పించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రభుత్వాలు మారినా రాజధానిని మార్చే ప్రసక్తే ఉండదని, తద్వారా రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయి భరోసా లభిస్తుందని అమిత్ షాకు వివరించారు.

వెంకయ్య నాయుడు ప్రతిపాదనలకు అమిత్ షా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అమరావతి బిల్లుకు సంబంధించిన ముసాయిదాపై న్యాయశాఖ ఇప్పటికే తన కసరత్తు పూర్తి చేసిందని, త్వరలోనే దీనిని తుది నిర్ణయం కోసం కేంద్ర కేబినెట్ ముందుకు తీసుకువస్తామని అమిత్ షా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో పోలవరం నిధులు, విభజన హామీల అమలు వంటి ఇతర రాష్ట్ర ప్రయోజనాలపైనా చర్చ జరిగినట్లు సమాచారం.

## భవిష్యత్ టిడిపిదే..

పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తామని పునరుద్ఘాటించారు. కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నామని విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు తమకు అవసరం లేదన్నారు. కష్టపడే కార్యకర్తలు, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే అని తెలిపారు. ప్రజలతో మమేకం కావాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని, న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ, డిఎస్‌సి భర్తీ వంటి వాటిని అమలు చేశామన్నారు. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్‌లోనూ పెంచబోమన్నారు. అమరావతిలో మొదటి ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తిచేసి ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని, ఇక మూడు ముక్కలాట లేదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అదే అమరావతి అని వివరించారు. భవిష్యత్‌లో పోలవరాన్ని కూడా పూర్తిచేస్తామన్నారు. టిడిపి అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని, వైసిపి చేసే తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌డిఎ గెలవాలని చెప్పారు. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టిడిపి అధ్యక్షులు మాణిక్య యాదవ్, తెలంగాణ నాయకుడు నర్సింహులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సారి వేదికపై యువనేతలకు పెద్దపీట వేశారు. వేదికపై కార్యకర్తలను, సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో 60 నియోజకవర్గాలకు చెందిన సీనియర్ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు.

## రికార్డులు సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా టీడీపీతోనే సాధ్యం

ఈ సందర్భంగా భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతటా పసుపు పండుగ.. ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను చంద్రబాబు పేరుపేరునా పలకరించి, వారిలో ఉత్సాహం నింపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి, వారితో కలిసి ఆశీనులవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం పార్టీ కార్యాలయంలోనే కాకుండా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. పార్టీ జెండాలు ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఏపీ పసుపుమయంగా మారింది.

## 'సొంతింటి' సంతోషం

పేదలకు అప్పగించింది. రెండో విడతలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం, నాయుడపేట మండలం, పుదూరు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష టిడ్కో ఇళ్లతో పాటు మరో 1.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం అనంతరం పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం మొదలుపెట్టి ఏడాదవుతున్న సందర్భంగా తిరుపతిలో నిర్వహించే వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11.50 గంటలకు పుదూరుకు చేరుకుంటారు. 11.55 గంటలకు లబ్ధిదారులతో టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు చేయిస్తారు. అనంతరం లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముచ్చటిస్తారు. 12.40 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 02.40 గంటలకు సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం తర్వాత సాయంత్రం 04.35 గంటలకు తిరుపతి చేరుకుంటారు. 04.45 గంటలకు శ్రీపద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించే పీ4 వార్షికోత్సవ సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగించుకుని రాత్రి 08.50 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం:

చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు. రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ఆకివీడులో రామాలయాన్ని పునర్నిర్మిస్తాం..

ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్నట్లు వెల్లడించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు ఆయన ఆదివారం నాడు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో, సుప్రసిద్ధ స్థపతి (శిల్పకళా నిపుణుడు) డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గారి నేతృత్వంలో ఈ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా పూర్తిగా కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మిస్తామని, కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కుచెదరని విధంగా ఈ నిర్మాణం ఉంటుందని రఘురామ వివరించారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఇదే ఆలయం వద్ద రఘురామకృష్ణరాజుపై కొందరు దాడికి యత్నించిన ఘటన కలకలం రేపడం తెలిసిందే.

## పిహెచ్‌సి వైద్యుల నియామకాలకు రేపటి నుంచి కౌన్సెలింగ్

15 రోజుల్లోగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారుల కార్యాలయాలు, బోధనాస్పత్రుల్లో రిపోర్టు చేయాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ పద్మావతి తెలిపారు. అక్కడే సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు.

## అంగన్వాడీల్లో 'తొలిముద్ద'.. ప్రారంభించిన రేవంత్‌రెడ్డి

వివరించారు. 'తొలిముద్ద' పథకం విజయవంతం కావడంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర అని సీఎం పేర్కొన్నారు. చిన్నారులను సొంత బిడ్డల్లా భావించి, వారికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బందిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైన వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అద్దె భవనాల్లో కాకుండా, అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వటపత్రశాయి అలంకారంలో శ్రీరాముడు

నాయుడు జిల్లాకు రానున్నారు. రాష్ట్ర ప్రజల తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలన సమర్పిస్తారు. ఏప్రిల్ 1 సాయంత్రం 4:15 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయ సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ప్రభుత్వం తరపున అధికారికంగా పట్టువస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలను అందజేస్తారు.

**కల్యాణానికి తిరుమల లడ్డూలు సిద్ధం**

శ్రీ రాముల కల్యాణానికి విచ్చేసి యాత్రికులు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూలను సిద్ధం చేశారు. ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల ఎస్టేట్స్ అధికారి, డిప్యూటీ ఇఒ (పరకామణి ఇన్‌ఛార్జ్) శ్రీ వెంకటేశ్వరులు మాట్లాడుతూ.. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ ఎం. రవిచంద్ర, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు సుమారు 200 మంది మహిళా సేవకులు, 100 మంది పురుష సేవకులు కలిసి ఐదు గంటలపాటు లడ్డూల తయారీ, ప్యాకింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.





# లోతుగడ్డ జంక్షన్ వారపు సంత 'ఆశీలు పాట'కు దరఖాస్తులు ఆహ్వానం. పెదబరడ పంచాయతీ సర్పంచ్ గోపాల్



**చింతపల్లి, మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** మండలంలోని పెదబరడ పంచాయతీ పరిధిలోని లోతుగడ్డ జంక్షన్ వద్ద నిర్వహించే వారపు సంత 'ఆశీలు పాట' కేటాయింపుకు పంచాయతీ అధికారులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పంచాయతీకి అదనపు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ సమిడి గోపాల్ తెలిపారు. ఆశీలు పాటను పొందదలచిన అభ్యర్థులు రూ.500 పంచాయతీ ఫీజుతో పాటు రూ.10,000 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు ప్రతితో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించి ఈ నెల 31న పెదబరడ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే రోజు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకుమార్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఇంటర్వ్యూ నిర్వహించి, అనంతరం వేలం విధానం ద్వారా ఆశీలు పాటను కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హతల ఆధారంగా తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్థానికులు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సర్పంచ్ గోపాల్ పిలుపునిచ్చారు. వారపు సంత ద్వారా వ్యాపార కార్యకలాపాలు పెరిగి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు గిరిజనులకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు



**కూనవరం మార్చి 29( తెలుగు రాష్ట్రం విలేకరి )**

జగ్గవరం గ్రామపంచాయతీ కోతులు గుట్ట గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, కోతులు గుట్ట గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ స్థాపకులు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాయకులు పార్టీ జెండాకు వందనం చేసి కార్యకర్తలతో కలిసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపన నుంచి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. గ్రామంలో పార్టీ బలంగా నిలబడటానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ వేడుకల్లో గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా మరియు విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, జగ్గవరం బూతు ఇంచార్జ్ బోడా వెంకటేశ్వర్లు, గ్రామ ఉపాధ్యక్షులు తుష్టి రాంబాబు, పార్టీ నాయకులు వెట్టి వెంకటేశ్వర్లు, మల్లం నరసింహారావు,పలువురు గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**టీ నర్సాపురం మండలం మార్చి 29 తెలుగు రాష్ట్రం విలేఖరి**



తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ అని, ఆ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామ మూర్తి అన్నారు.ఆదివారం కే జగ్గవరం గ్రామంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయవరపు శ్రీరామమూర్తి జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు తెలుగు గర్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే మహత్తర లక్ష్యంతో ఈ పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. నేడు పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకోవడం ప్రతి తెలుగుదేశం సైనికుడికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి, ప్రజల ఆశయాల నెరవేర్పు కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోబొందలపాటి సత్యనారాయణ,అద్దంకి రామారావు,జయవరపు శ్రీనివాసరావు, ఉప్పల వెంకటనారాయణ,డోలా రామయ్య గంట బుచ్చిబాబు,పరసబాలరాజు, జోజి, అగ్నిపర్తి సాంబయ్య,బొందలపాటి శ్రీనివాసరావు,బొందలపాటి గోపాలకృష్ణ,భీమవరపు ప్రసాద్ తోపాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆదివాసుల జాతిని విమర్శిస్తే ఎవరికైనా బుద్ధి చెప్తాం

### జిల్లా అధ్యక్షులు సోడె. ముత్తయ్య



**కూనవరం మార్చి 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**

ఆదివాసీలను దూషించిన ఎమ్మెల్యే బెందాలం అశోక్ వైఖరిని నిరసిస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ గర్జన ?శ్రీకాకుళం జిల్లాలోని నకిలీ బెంతు ఒరియా సమస్యలపై పోరాడుతున్న ఆదివాసీలను చులకన చేస్తూ, వారిని అసభ్య పదజాలంతో దూషించిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాలం అశోక్ వైఖరిని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90 జిల్లా అధ్యక్షులు సోడె. ముత్తయ్య అన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన ఆదివాసీలను కుల అహంకారంతో తిట్టడం మీ అజ్ఞానానికి, అహంకారానికి నిదర్శనం. ఆదివాసీలంటే మీకు అంత లోకువా? ?అని ఆయన మండిపడ్డారు. పదజాలంతో దూషిస్తుంటే, నోరు మెదపకుండా పదవుల ఆదివాసీల ప్రతినిధులా లేక అధికార దాహంతో ఉన్న రాజకీయ బొమ్మలా అని సమాజం ప్రశ్నిస్తోంది అని ఆయన అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే అశోక్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆదివాసీల భూములను, హక్కులను , ఆత్మగౌరవాణి కాలరాసే ఏ శక్తినైనా ఆదివాసీ సంక్షేమ పరిషత్ తగిన బుద్ధి చెప్పి తీరుతుందని, ప్రభుత్వ యంత్రాంగం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షల మంది ఆదివాసీలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.ఆదివాసీల ఆత్మగౌరవంతో ఆటలాడితే మీ రాజకీయ భవిష్యత్తును అడవి బిడ్డలే నిర్ణయిస్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు అన్న విషయం గుర్తుంచుకోవాలి. తక్షణమే ఆదివాసి ఎమ్మెల్యేలందరూ ఎమ్మెల్యే అశోక్ పై అట్రాసిటీ కేసు పెట్టడానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని లేనియెడల ఆదివాసి ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడించడానికి కూడా వెనుకాడబోం. ఇది ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటం, న్యాయం జరిగే వరకు పోరాడుతాం. పోరాడతాం. జై ఆదివాసి ఆదివాసుల ఐక్యత

## కొండవంచులలో ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట.

**చింతపల్లి, మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఎన్నాళ్లుగానో అభయాంజనేయ స్వామి విగ్రహం లేక భక్తులు ఆవేదన చెందుతున్న కొండవంచుల గ్రామంలో ఇప్పుడు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామస్తుల సమిష్టి కృషితో అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. శ్రీ హైందవ సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆరాధించారు. ఇప్పటివరకు విగ్రహం లేకపోవడంతో భక్తులు తమ మొక్కులు తీర్చుకోలేక ఇబ్బందులు పడగా, విగ్రహ ఏర్పాటు తరువాత గ్రామంలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. హారతులు, భజనలు, నైవేద్యాలతో గ్రామం పండుగలా మారింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు టీ కొండబాబు, అర్చకులు కే కోటేశ్వరరావు, జె కృష్ణ, కే రమణ, పి మోహన్ రావు, శివయ్య పంతులు, ఎస్ఎస్ఎఫ్ టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అభయాంజనేయ స్వామి కృపతో గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని భక్తులు ప్రార్థించారు.



## తెలుగు దేశం అంటే అభివృద్ధి - సంక్షేమంటే తెలుగుదేశం లి

### -ఘనంగా తెలుగు దేశం పార్టీ "44వ ఆవిర్భావ -దినోత్సవ వేడుకలు లి

### -అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ లక్ష్యం -- మండల అధ్యక్షుడు బొర్రా నరేష్

**వి ఆర్ పురం మార్చి 29( తెలుగు రాష్ట్రం న్యూస్ )**



పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, వరరామచంద్రపురం మండలం లోని, రేఖపల్లి ప్రధాన కూడలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస రావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు కుమారుడు ముత్యాల వెంకట సాయి సిద్ధార్థ ఇటీవల అకాల మరణాన్ని స్మరించుకుంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకుని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, వి.ఆర్.పురం మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలోని 11 పంచాయతీల్లో గ్రామ స్థాయిలో జెండా ఆవిష్కరణ, నాయకుల సత్కారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ మాట్లాడుతూ "అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటేనే సంక్షేమం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని "జై తెలుగుదేశం" నినాదాలతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, మాజీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు, ఆచంట శ్రీనివాసరావు, జెడ్పిటిసి రంగారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, మామిడి రాజు, రేవు శివ, సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, మాజీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కోటేశ్వర రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు బీరకాయ సూర్యప్రకాశ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు పులి సాహెబ్, బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్, రైతు విభాగ అధ్యక్షుడు నాలారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో గ్యాస్ కొరత ప్రజలు ఆగ్రహం...

### గోడౌన్ గేటుకు తాళాలు!

**చింతపల్లి, మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** చింతపల్లి మండలంలో గ్యాస్ కొరత తీవ్రరూపం దాల్చి సాధారణ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ముఖ్యంగా గృహిణులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాలకు గ్యాస్ సరఫరా జరిగే స్థానిక గోడౌన్ వద్ద రోజూ వందలాది మంది వినియోగదారులు బారులు తీరుతున్నారు. గ్యాస్ సరఫరా సజావుగా ఉన్న రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిలిండర్లు పొందిన ప్రజలు, ఇప్పుడు గ్యాస్ కోసం తెల్లవారుజాము నుంచే క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం కూడా పంపిణీ ఉంటుందని సమాచారం అందడంతో మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు గోడౌన్ వద్దకు చేరుకున్నారు. అయితే, అనూహ్యంగా పెరిగిన రద్దీని కారణంగా చూపుతూ గోడౌన్ సిబ్బంది గేట్లకు తాళాలు వేయడం ఉద్రిక్తతకు దారితీసింది. గంటల తరబడి వేచి చూసిన వినియోగదారులు ఒక్కసారిగా గేట్లు మూసివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. గ్యాస్ కొరతతో గృహిణుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వంట చేసేందుకు గ్యాస్ లేక ఇబ్బందులు పడుతూ, కుటుంబ అవసరాలు నెరవేర్చడంలో కష్టాలు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ కోసం రోజంతా తిరిగినా సిలిండర్ దొరకడం లేదు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక చిన్న వ్యాపారుల పరిస్థితి మరింత విషమంగా మారింది. మండల కేంద్రంలోని టీ, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు గ్యాస్ అందుబాటులో లేక మూతపడటంతో రోజువారీ ఆదాయం పూర్తిగా నిలిచిపోయింది. గ్యాస్ లేకపోతే వ్యాపారం చేయలేం...కుటుంబం పోషణ కష్టంగా మారింది అంటూ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, సరైన ప్రణాళిక లేకపోవడం, డిమాండ్‌కు తగ్గట్టు నిల్వలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని, ముందస్తు షెడ్యూల్ ప్రకటించి పారదర్శకంగా పంపిణీ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం గ్యాస్ కోసం ఎదురుచూపులు కొనసాగుతుండగా, సమస్య పరిష్కారంపై ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.






## యధావిధిగా పీజీఆర్ఎస్ 'మీకోసం' కార్యక్రమం

### 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీలు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్..

**రంపచోడవరం,మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' (పిజిఆర్ఎస్),రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు మార్చి 30 న యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్,మండల స్థాయిలలో కూడా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రంపచోడవరం లోని పీఓ ఐటిడిఎ కార్యాలయం లో పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌కు ఆర్డీవోలు, తహశీల్దార్లు అలాగే సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరవుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలు తమ ఫిర్యాదులను ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అర్జీలు స్వీకరణ, అందచేసిన అర్జిల స్థితి తెలుసుకోవడానికి మరియు ఇతర సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చుని కలెక్టర్ సూచించారు.పీపుల్స్ ఫస్ట్ అనే తీరులో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందచేస్తున్న పౌర సేవలను మరింత సులభతరం చేయడానికి వాట్సాప్ నెంబర్ 95523 00009 ద్వారా సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెంబర్ మీ స్మార్ట్ ఫోన్ల ద్వారా సత్వర పౌర సేవలు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేశారు.

## గడియార స్తంభం సెంటర్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**సెంటర్లో రెపరెపలాడిన పసుపు జెండాలు**
**ఎన్టీఆర్ విగ్రహాన్ని పాలతో అభిషేకించిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు**

**అమలాపురం, మార్చ్ 29 తెలుగు రాష్ట్ర న్యూస్**

అమలాపురం పట్టణం గడియార స్తంభం వద్ద : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమలాపురం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆనందరావు పార్టీ క్యాడర్‌తో కలిసి పట్టణంలోని ప్రధాన కూడలి అయిన గడియార స్తంభం వద్ద ఉన్న తెలుగు జాతి ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే ఆనందరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా 'జై ఎన్టీఆర్', 'జై చంద్రబాబు', 'జై తెలుగుదేశం' అనే నినాదాలతో గడియార స్తంభం సెంటర్ హోరెత్తింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహోన్నత శక్తి ఎన్టీఆర్ అని, ఆయన స్థాపించిన ఈ పార్టీ నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకుని ఒక మహా వృక్షంలా ఎదిగిందని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకుని, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలే ఈ పార్టీకి అసలైన బలమని, వారి కష్టమే నేడు కూటమి విజయానికి పునాది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొని ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.




## రాజోలులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**రాజోలు, మార్చి 29 (తెలుగురాష్ట్రం విలేకరి):**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రాజోలులో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. రాజోలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో రాజోలులో టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొదలాడ జీఎస్ గార్డెన్స్ లో నియోజకవర్గ టిడిపి సమావేశం నిర్వహించారు. టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకి సేవలందించిన రాజోలు మాజీ ఎమ్మెల్యే, శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవి సూర్యనారాయణ రాజుతో పాటు 120 మంది సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని 44 కిలోల కేక్ ను కట్ చేశారు. పేదల సంక్షేమం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం చేస్తున్న కృషిని పలువురు వక్తలు కొనియాడారు. యువనేత లోకేష్ సారథ్యంలో టిడిపి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ ముదునూరి చినబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బందెల పద్మ, గోదావరి డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు చిటికెన రామ్మోహన్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గెడ్డం సింహ, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, మండల టిడిపి అధ్యక్షులు అనుచూరి సునీతా పురుషోత్తం (రాజోలు), అడబాల సాయిబాబా (మలికిపురం), తాడి సత్యనారాయణ (సఖినేటిపల్లి), జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాస్, ఏఎంసి మాజీ చైర్మన్లు చెల్లింగి సత్యనారాయణ, కాండ్రేగుల సత్యనారాయణ, టిడిపి నాయకులు కసుకుర్తి త్రినాథస్వామి, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, గోనిపాటి రాజు, పామర్తి రమణ, అడబాల సంజయ్, జగడం సత్యనారాయణ, పొలమూరి శ్యాంబాబు, మట్టపర్తి లక్ష్మి, మోకా పార్వతి, కోటిపల్లి రత్నమాల, ఆరుమిల్లి భాను, రావి మురళి, బోళ్ళ రాజేష్, కట్టా వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.








డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

సోమవారం 30 మార్చి 2026

# గ్రామ వీధుల్లో సంతోషంగా మట్టల ఆదివారం.....





పి. గన్నవరం (తెలుగు రాష్ట్ర విలేకరి )

బెల్లంపూడి : ప్రభువైన ఏసుక్రీస్తు గాడిద నెక్కి ఎరుషలేము జయప్రవేశం చేస్తున్నటువంటి ఈ యొక్క దినము మట్టల ఆదివారం ఈ సందర్భంగా సెయింట్ మ్యాథ్యూస్ లూథరన్ సంఘం అంతా కీర్తనలపాడుతూ గ్రామ వీధుల్లో సంతోషంగా మట్టల ఆదివారం ఆచరించడం జరిగింది. ఇందులో సంఘ కాపరి రెవ. ఎమ్. ఉదయ్ సంఘ పెద్దలు బళ్ళ మోషే , జంగా సాధురావు , చల్లాబత్తుల శ్రీను, మాత వెంకట్రావు, స్త్రీలు, యవనస్తులు ,సండే స్కూల్ బిడ్డలు అందరూ సంతోషంతో పాల్గొన్నారు.

## ఊడిమమూడిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పి. గన్నవరం (తెలుగు రాష్ట్ర విలేకరి )



ఊడిముడి (గ్రామం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు ఊడిముడి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, కార్యకర్తలందరూ ఐకమత్యంతో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి పరమపదించిన పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ శ్రీ విళ్ల పురుషోత్తం (పుల్లయ్య) గారు మరియు స్వర్గీయ శ్రీ రాణి వెంకట శివరామకృష్ణ గారి సేవలను స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా ప్రభాకర్ గారు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పాల్గొన్న ముఖ్య నాయకులు

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు తిరుమనాథం కిరణ్, ప్రధాన కార్యదర్శి చికిలే రామ్మోహన్, గ్రామ సర్పంచ్ నూకపెయ్యి ప్రసన్న కుమార్,ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజు, మాజీ ఎంపీటీసీ చికిలే కాంతారావు, జిల్లా అధికార ప్రతినిధి రాణి శ్రీనివాస శర్మ పాల్గొన్నారు. అలాగే క్లస్టర్ ఇంచార్జి ముచ్చర్ల సాయిబాబు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లమెల్లి అగ్గిరాముడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నెలపూడి శ్రీనివాస రావు, మాజీ గ్రామ సెక్రటరీ కామాడి రాంబాబు, గ్రాజూ మాజీ చైర్మన్ ఆదిములం వెంకన్న బాబు, మరియు ముఖ్య నాయకులు విళ్ల పల్లంరాజు, పెయ్యిల వెంకట నరసింహం, విళ్ల కోటి, కుచ్చు శ్రీను, పినిశెట్టి రాంబాబు, చదలవాడ కృపానందం, చికిలే చిన్నా, నూకపెయ్యి సూపుత్రుడు, లూటుకుర్తి రాంబాబు, కుసుమే వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఊడిమూడి సెవంత్ డే చర్చ్ గ్లోబల్ యూత్ డే

పి. గన్నవరం (తెలుగు రాష్ట్ర విలేకరి )

ఊడిమూడి : గ్లోబల్ యూత్ డే ఊడిమూడి సెవెంత్ డే చర్చ్ (గాణాా) యూత్ వారు నిన్న జరిగిన గ్లోబల్ యూత్ డే సందర్భంగా ఆదివారం (29) న అమలాపురం గాఖ ఉశ్రీఃు ఖస్రవ ప్రశీఏవ ను సందర్శించి ఆశ్రమంలో ఉన్న 30 మంది వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసి వారితో కొంత సమయం గడిపి నెల రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సెవంత్ డే చర్చ్ పాస్టర్ నెహెమ్యా గారి దంపతులు మరియు సంఘ పెద్దలు , యూత్ ( అమ్మాయిలు, అబ్బాయిలు ), సంఘం పాల్గొన్నారు...

## ఘనంగా అమలాపురం వెంకటేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు

**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శాసనసభ్యులు ఆనందరావు**



అమలాపురం మార్చి 29 తెలుగు రాష్ట్రం న్యూస్

పెళ్లిళ్ల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో స్వామి వారి రథోత్సవం ఘనంగా జరిగింది. వేదమంత్రాల నడుమగా ఎత్తైన రథాన్ని భక్తులు వేలాది మంది కలిసిలాగారు. మధ్యాహ్నం 3.10 గంటలకు కళ్యాణకర్తలైన రేపాక సత్యనారాయణ కుటుంబీకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుగారు కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు ఆలా మొదలైన రథోత్సవం అమలాపురంపట్టణంలో మహిపాలవీధి, పుల్లయ్య రామాలయం సెంటర్ మాచిరాజువీధి, గండువీధి, గోకరకొండ బసవయ్యానాయుడి బొమ్మసెంటర్, గారపాటివీదుల మీదుగా ఆయాపరిసర ప్రాంతాల మీదుగా సాగిన రథోత్సవంలో వేలాదిమంది పాల్గొన్నారు.మధ్యలోభక్తులు హారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. రథం ముందు గారెడీ తీన్ మార్ డప్పు వాయిద్యాలతో యువకులు ఉత్సాహంగా రథం లాగుతూ మహిళలు, పిల్లలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## శశిరేఖ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసిపి నేత రమణారావు.

అమలాపురం, మార్చ్ 29 తెలుగు రాష్ట్రం న్యూస్



ఉప్పలగుప్తం. మండలం విలసవిల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు సలాది శశిరేఖ ఇటీవల మృతి చెందారు.ఆమె కుటుంబ సభ్యులను ఆదివారం అమలాపురం నియోజకవర్గ వై సిపి సీనియర్ నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. శశిరేఖ చిత్రపటానికి రమణారావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.శశిరేఖ కుమారులు గిరి, ముత్యాలరావు, అజీజ్,కుటుంబ సభ్యులు సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి,ఎంపిటిసి సభ్యురాలు సలాది సురేఖా రాణి,వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ లను రమణారావు నాయకులు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్,నాయకులు ఉన్నారు.

## మాఘం గ్రామంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రసక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నల్లా పవన్



అమలాపురం మార్చి 29 తెలుగు రాష్ట్రం న్యూస్

అయినవిల్లి మండలం మాగం గ్రామంలో క్షత్రియ కళ్యాణ మండపంలో పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణా మహ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా. పవన్ కుమార్

# ఘనంగా ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలుగుదేశం: కార్యకర్తలే పార్టీకి ప్రాణం పార్టీ అంటే నా కుటుంబం ప్రజలే నా ప్రాణం భావోద్వేకమైన ప్రసంగం చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు**







అమలాపురం మార్చి 29 తెలుగు రాష్ట్రం న్యూస్

అమలాపురం: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీ ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాలయం వద్ద అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లిఅయితాబత్తుల ఆనందరావు పార్టీ జెండాను ఆవిష్కరించి, భావోద్వేగభరితమైన ప్రసంగం చేశారు. తెలుగు జాతికి ఒక గుర్తింపును, ప్రపంచవ్యాప్త ఖ్యాతిని తెచ్చిన మహోన్నత శక్తి తెలుగుదేశం పార్టీ అని ఆయన కొనియాడారు. నాడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఈ పార్టీని స్థాపిస్తే, నేడు నారా చంద్రబాబు నాయుడు తన అపర మేధస్సుతో తెలుగు జాతిని ప్రపంచపటంలో అగ్రగామిగా నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. బాబు విజన్, లిలోకేష్ లి యువ నాయకత్వం, పవన్ కళ్యాణ్పోరాట పటిమ వెరసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ సువర్ణ యుగం మొదలైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ అనే మహా వృక్షానికి కార్యకర్తలే వేళ్లు. ఎన్ని తుఫానులు వచ్చినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టి వేధించినా వెరవకుండా పార్టీ జెండాను గుండెలకు హత్తుకుని నిలబడిన సైనికులు మన కార్యకర్తలు. మీ త్యాగాల పునాదుల మీదనే నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడింది. కార్యకర్త కంట కన్నీరు రాకుండా చూడటమే నా ప్రథమ కర్తవ్యం" అని భావోద్వేగంతో పలికారు.



నాయకత్వం అంటే కేవలం అధికార పదవులు అనుభవించడం కాదని, కార్యకర్తలకు అండగా ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకోవడమేనని ఆయన స్పష్టం చేశారు. అధినాయకుడు చంద్రబాబు నాయుడు పట్ల ప్రజలకు ఉన్న నమ్మకమే మన బ్రాండ్ అని, ఆ బ్రాండ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అమరావతి నిర్మాణంతోనే ముడిపడి ఉందని, లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగల సత్తా ఒక్క చంద్రబాబు కే ఉందని ఆనందరావు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో తనను ఆశీర్వదించిన ప్రజలకు, వెన్నంటి ఉన్న కార్యకర్తలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. "మన ఎమ్మెల్యే తో మన పోలింగ్ బూత్" కార్యక్రమం ద్వారా ప్రతి కార్యకర్త ఇంటికి వస్తానని, సమస్యలను నేరుగా విని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి అంటే ఆనందరావు, క్రమశిక్షణ అంటే తెలుగుదేశం కార్యకర్త అనే నినాదంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని జై తెలుగుదేశం, జై చంద్రబాబు నినాదాలతో హోరెత్తించారుసమావేశం అనంతరం పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే ఆనందరావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు



















# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో ప్రజాసేవ పరమావధిగా ముందడుగు.**

**తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో:- ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు.**

ముమ్మిడివరం ..మార్చి 29 (తెలుగు రాష్ట్రం విలేఖరి)



ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ముమ్మిడివరం మండల పార్టీ అధ్యక్షులు అర్ధాన్ని శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ప్రస్థానం కొనసాగుతుందని ముమ్మిడివరం నియోజకవర్గం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్నికి ప్రతికగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే ఆత్మవిశ్వాసానికే ప్రతిరూపముగా ముఖ్యమంత్రి చంద్రబాబు, భవిష్యత్తు దిక్సూచిగా యువ మంత్రి నారా లోకేష్ వ్యవహరిస్తున్నారని వారి ఇరువురి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ నవోత్సాహంతో ముందడుగు వేస్తుందన్నారు ఆదివారం ముమ్మిడివరం లో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా ముమ్మిడివరం పోలమ్మ చెరువు గట్టున ఉన్న అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు తదుపరి ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ సమావేశం ఏర్పాటు చేసి ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ప్రస్థానంపై ఏర్పాటుచేసిన ఆడియో వీడియో ప్రదర్శన వీక్షించారు అనంతరం జరిగిన సమావేశంలో బుచ్చిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం దశ దిశలా వ్యాప్తి చెందడమే లక్ష్యంగా 1982లో ఇదే రోజున అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని బుచ్చిబాబు అన్నారు రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడమేనని అన్న ఎన్టీఆర్ చాటారని దేశ రాజకీయాల్లో సంక్షేమ పాలన సుపరిపాలానికి మార్గం వేశారని బడుగు బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లేలా ఇటు పార్టీలోనూ అటు పాలన లోను పదవులు ఇచ్చారని బుచ్చిబాబు పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని చేస్తున్నారని దళిత బహుజన వర్గ నాయకులకు ఉన్నత పదవులు ఇచ్చి రాజ్యాంగ స్ఫూర్తిని చాటారని, యువ నాయకులు నారా లోకేష్ తెలుగుదేశం కార్యకర్తలకు సొంత అన్నలా చేదోడుగా నిలుస్తున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల ఆదరిస్తున్నారని కొనియాడారు అనంతరం పార్టీ కార్యకర్తలు నాయకులతో కలసి టిడిపి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కోసం అత్యుత్తమ పనితీరు కనబరిచిన నాయకులను కార్యకర్తలను సన్మానించారు తదుపరి భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, రాష్ట్ర రాజ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, నాగిడి నాగేశ్వరరావు నడింపల్లి సుబ్బరాజు గొల్ల కోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, అర్ధాన్ని శ్రీనివాసరావు,సాగిరాజు సూరిబాబు రాజు, కట్ట సత్తిబాబు చెల్లి సురేష్ కాకర్ల పూడి రాజేష్ పొద్దోకు నారాయణరావు,సబ్బతి మహేశ్వర రావు, కాకర్లపూడి బుజ్జి,, వాండ్రేవు వీరబాబు,చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్, గొల్లపల్లి గోపి, ఉంగరాల వెంకటేశ్వరరావు, విల్ల వీరస్వామి నాయుడు, కదలి నాగు, బొక్క రుక్మిణి మెండి కమల, వాసంశెట్టి అమ్మాజీ, కుడిపూడి మల్లేశ్వరి, అత్తిలి ప్రసన్న, జాగు సత్తిబాబు నిమ్మకాయల విష్ గోదాస్ గణేష్ చింతలపూడి కొండబాబు కాశీ లాజర్ నీతి పూడి వంశీ బొంతు శ్రీరాములు శ్రీను సత్తి నూకరాజు చిక్కాల బాబులు కాకి మాణిక్యం రెడ్డి సుబ్బారావు రెడ్డి శ్రీను నక్క రామకృష్ణ గద్దం శ్రీనివాసరావు, బూరుగు కళ్యాణ్ గొంతు శ్రీరాములు, మట్ట సత్తిబాబు, మొదలగు వారు పాల్గొన్నారు.





# పల్లాలమ్మ, ధనమ్మ తల్లి జాతరలో ఎంఎల్ఏ ఆనందరావు

ఉప్పలగుప్తం (తెలుగు రాష్ట్ర విలేకరి )

ఎన్.కొత్తపల్లి పంచాయతీ పెద్ద రాఘవుల పేట లో ఆదివారం సాయంత్రం పల్లాలమ్మ, ధనమ్మ తల్లి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పూజల్లో ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిప్పుల గుండం కార్యక్రమాన్ని ఎంఎల్ఏ ఆనందరావు తిలకించారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకే భీమరాజు,మాజీ సర్పంచ్ మల్లాడి వెంకటరమణ, డాక్టర్ గుత్తుల శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కట్టా నారాయణమూర్తి ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం.

**ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఆడబాల సత్యనారాయణ, యాళ్ల దొరబాబు**

అమలాపురం మార్చి 29 తెలుగు రాష్ట్రం న్యూస్



భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం అల్లవరం మండలం లో మండల అధ్యక్షుడు కట్టా నారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మరియు యాళ్ల దొరబాబు విచ్చేసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా విచ్చేసిన నగేష్ మాలే, సతీష్ రావు నాగిరెడ్డి తమ ప్రసంగంతో కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి ఆ అభివృద్ధి ఫలాలను అందే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ తో పాటు ఇచ్చిన వాటికి ఏమైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకొని అధికారులను సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందని మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా బ్యాంకు ఎకౌంటు ఉన్న వ ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా కూడా ఉంటుందని ప్రతి కార్యకర్త నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఈ పథకాలను తెలియజేయాలని దిశా నిర్దేశం చేశారు.. అనంతరం ఆత్మ డైరెక్టర్ గా బిజెపి తరఫున ఎన్నికైన సుంకర సాయిని ఓలేటి పరమేశ్వరరావు ని మరియు రేకాటి సత్యనారాయణ వర్మని ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఆడపా శ్రీనివాసరావు మరియు యాళ్ల దొరబాబు మరియు కూటమి నాయకులు సన్మానించడం జరిగింది

తెలుగురాష్ట్రం దినపత్రిక





https://epaper.teluguraastram.com





# సోమలమ్మ జాతర ముగింపు వేడుకలు
## అన్నదాన సేవలో మజ్జి రాంబాబు

**రాజమహేంద్రవరం, మార్చి 29: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**



శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ అమ్మవారి ఉగాది జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు, స్థానికులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు హాజరై అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది జాతర మహోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించిన ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులను అభినందించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కడియాల వీరభద్రరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి జే వెంకటేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లాడ వెంకట అప్పారావు, బోను ఈశ్వరి, మల్లపు రెడ్డి వరలక్ష్మి, కురగంటి త్రినాథ్, కెల్లా జయలక్ష్మి, తాడివలస వెంకటలక్ష్మి, అందలూరి చంద్రశేఖర్, తోర్లపాటి శాలిని, కారుమూరి సురేష్, ఎక్స్ అఫీషియో సభ్యురాలు మాదిరెడ్డి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. మార్చి 3వ తేదీ నుండి ప్రారంభమైన ఉగాది జాతర మహోత్సవాలు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలతో కొనసాగాయని ఆలయ చైర్మన్ కడియాల వీరభద్రరావు తెలిపారు. ఈ ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, భక్తులు మరియు ఆలయ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ, కడియాల శ్రీనివాస్, కడియాల శ్యాం పాల్గొన్నారు.

# టీడీపీకి కార్యకర్తే బలం... కార్యకర్తే నాయకుడు
## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం, మార్చ్ 29: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే బలం... కార్యకర్తే నాయకుడని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవుపలికారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయం వద్ద సంబరాలు జరిగాయి. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవన్ కుమార్, సీనియర్ నాయకులు వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు తదితరులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు మనందరికీ చాలా గర్వకారణమైన రోజన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, తెలుగు ప్రజల స్వాభిమానాన్ని కాపాడేందుకు స్థాపించబడిన మహత్తరమైన రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ... 44 సంవత్సరాల ప్రయాణం అంటే ఇది సాధారణ విషయం కాదు... ఇది ఒక చరిత్ర, ఒక ఉద్యమం, ఒక భావజాలం, ఒక ప్రజా శక్తి అని ఉద్ఘోదించారు. సామాన్య ప్రజలకు, రైతులకు, పేదలకు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గ్రామీణ అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ కలిసి నడవాలనే సిద్ధాంతంతో ఈ పార్టీ ముందుకు వచ్చిందన్నారు. గత ఐదేళ్లు జగన్ పాలనలో ప్రజలు నరకయాతన పడ్డారని, ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం చేసిన సంస్కరణలు శూన్యమన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు ఊపిరి పీల్చుకుని నియంతపాల నుంచి బయటకు వచ్చినట్లు ఫీలవుతున్నారని అన్నారు. అలాగే గత 44 సంవత్సరాల టీడీపీ చరిత్రను చూస్తే ఎన్నో సంస్కరణలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నో సంక్షేమ పథకాలు ఈ పార్టీ ద్వారా ప్రజలకు అందాయయని, పేదవాడి ఇంట్లో దీపం వెలిగించాలని, రైతు పొలంలో నీరు రావాలని, యువకుడికి ఉద్యోగం రావాలని, మహిళకు గౌరవం రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఎప్పుడూ ఆలోచించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అభివృద్ధి కావాలి, ఉద్యోగాలు కావాలి, పరిశ్రమలు రావాలి, యువతకు భవిష్యత్తు ఉండాలి, రైతుకు గిట్టుబాటు ధర రావాలి, మహిళలు సురక్షితంగా ఉండాలి అని ప్రజలు కోరుకుంటున్నారని, ఈ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చగల శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అనేది ఒక పార్టీ మాత్రమే కాదు.. ఇది ఒక కుటుంబం. కార్యకర్తే బలం, కార్యకర్తే మా నాయకుడని, పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను గౌరవించడం, ఆదరించడం తెలుగుదేశం పార్టీ సంస్కృతన్నారు. పార్టీ బలోపేతానికి పని చేద్దాం... ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేద్దాం... రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ పుట్టింది ప్రజల కోసం, పెరిగింది కార్యకర్తల వల్ల, నడుస్తోంది ప్రజల ఆశీర్వాదంతో, ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందన్నారు. కాగా సోషల్ మీడియా, మై టీడీపీ యాప్ ఇతర తెలుగుదేశం పార్టీ యాప్‌ల్లో చురుగ్గా ఉంటూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వం సంక్షేమ పథకాలను పోస్టింగ్‌లు చేస్తున్న పలువుర్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్లు వేయడం చేతకాదా?
## వైసీపీ బిల్డర్ చిన్న వినూత్న నిరసన

**రాజమహేంద్రవరం, మార్చి 29: ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** మోరంపూడి సెంటర్‌లో నిర్మించిన ఫ్లైఓవర్‌కు అనుబంధంగా సర్వీస్ రోడ్లు వేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు ఆరోపించారు. ప్రజల రోడ్ల భద్రతపై పాలకులకు శ్రద్ధలేదని వారు విమర్శించారు. ఆదివారం వైసీపీ యువజన విభాగం సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో మోరంపూడి సెంటర్‌లో గోతులమయంగా ఉన్న సర్వీస్ రోడ్లకు స్వయంగా మరమ్మత్తులు చేపట్టి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్, జిల్లా వైఎస్ఆర్ టీయూసీ అధ్యక్షుడు సప్పా



ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కృషితో మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణం సాధ్యమైందని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి ముందు ఆ ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అయితే ఫ్లైఓవర్ పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినా సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం సర్వీస్ రోడ్లు గోతులమయంగా మారడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాము స్వయంగా గోతులను పూడ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కటకం చిన్న, గుడివాడ అప్పారావు, దాది గౌరీశంకర్, వంశీ, శంకు సత్యరాజు, నల్లా రామాంజనేయులు, బూర స్వామి, దువ్వాడ గౌరీశంకర్, పి. సోను, నాని, సత్యం, యు.ఆర్. చిన్ని, మేడపాటి కృష్ణారెడ్డి, చీర్ల రాజకుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జీలుగుమిల్లి. ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**



మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్ర1హం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచారు. టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి మాట్లాడుతూ అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీని స్థాపించి అధికారం చేపట్టి పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఏపీలో అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేసింది టిడిపి పార్టీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాగ బత్తుల సాయిరాం. గద్దె సుబ్రమణ్యం. చిర్రి వెంకటేశ్వరరావు. గారపాటి శ్రీను. బోలగాని అఖిల్. ఉండవల్లి కిరణ్. సుంకవల్లి రాజేష్. తదితరులు పాల్గొన్నారు. .

# 41వ డివిజన్లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు
## పారిశుద్ధ్య కార్మికురాలికి సత్కారం

**కాకినాడ, మార్చి 29( తెలుగు రాష్ట్రం ప్రతినిధి) :**





తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక గాంధీనగర్ రైతు బజార్ వద్ద పార్టీ జెండా దిమ్మ ఆవిష్కరణ, 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను 41 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జొన్నాడ వెంకటరమణ, పార్టీ నాయకుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జొన్నాడ వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా తమ అధినాయకులు ఆదేశానుసారం పార్టీ జెండా ఆవిష్కరించినట్లు తెలిపారు. 1983వ సంవత్సరంలో తొలిసారిగా పార్టీ అత్యధిక ప్రజాదరణతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. పార్టీ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం దివంగత ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ సారధ్యంలో కొనసాగుతుందని చెప్పారు. అనంతరం ఆ ప్రాంత పారిశుద్ధ్య కార్మికురాలు ములికి దుర్గమ్మను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దంగేటి పద్మావతి, పి ప్రసాద్, జీ ఆంజనేయులు, చిందాన సూరిబాబు, ఎల్ సురేంద్రబాబు, మైలపల్లి సాగర్, వి శ్రీనివాసరావు, పి రాధాకృష్ణ, సుబ్రహ్మణ్యం, కే వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకుడు కవికొండల భీమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**రౌతులపూడి, మార్చి 29:( తెలుగు రాష్ట్రం విలేఖరి )**

రౌతులపూడి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జండా ఆవిష్కరణ చేసి నందమూరి తారక రామారావుకు నివాళు లర్పించారు. మల్లంపేట గ్రామంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూల మాలలతో అలంకరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాని ఆవిష్కరించారు. తెలుగువాడి కీర్తిని దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందడానికి ఆనాడు నందమూరి తారక రామారావు ఎంతో కృషి చేశాడని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుల అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని శ్రీరాంరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంరెడ్డి శ్రీనివాసు, శ్రీరాం రెడ్డి అబ్బులు, బంగారు స్వామి నాయుడు, రాయపు రెడ్డి కన్నబాబు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పిఠాపురం, మార్చి 28 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**



టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పసుపు జెండాలు రెపరెపలాడగా, కార్యకర్తల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తన కుటుంబ సమేతంగా 44 గ్రామాలు, 28 వార్డుల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తల్లో ఉ1త్సాహాన్ని నింపారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ పార్టీ కార్యాలయంలో 1 వర్మ పార్టీ కోసం శ్రమిస్తున్న నాయకులను, కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. జోహార్ ఎన్టీఆర్ నినాదాలు చేశారు . పార్టీ బలోపేతమే లక్ష్యంగా సాగిన ఈ వేడుకల్లో కార్యకర్తలు, మహిళా నేతలు మరియు యువజన విభాగం ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా శ్రీలత సైజ్ టింబర్ డిపో ప్రారంభం.



**ఎటపాక , మార్చి ,29, తెలుగు రాష్ట్రం ప్రతినిధి:**

రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ సహకారంతో ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామంలో అమరవరపు చిన్నరాము ఏర్పాటు చేసిన శ్రీలత సైజ్ టింబర్ డిపోను ఆదివారం నాడు టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వ శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యత , సరసమైన ధరలకు కలపను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. టింబర్ డిపో ద్వారా వ్యాపారం మరింతగా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం శ్రీలత సైజ్ టింబర్ డిపో యజమాని అమరవరపు చిన్నరాము మాట్లాడుతూ తమ టింబర్ డిపోలో ప్రజలందరికీ సరసమైన ధరలో కర్ర సైజులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గృహ అవసరాల నిమిత్తం కర్ర సైజులు ఎవరికైనా కావాలనుకుంటే 9908872797 , 9052657159 నంబర్లలో తమను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీదేవిపేట సర్పంచ్ ఉలవల శివకనకరాజు , గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి , ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ , తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వల్లభనేని చందు , విస్సాపురం మాజీ ఎంపీటీసీ నిడదవోలు సూర్యనారాయణ చౌదరి, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు , తెలుగు యువత మండల నాయకులు నలజాల మధు , మల్లెల లక్ష్మణరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం

**పుల్లలచెరువు, మార్చి 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**





మండల వ్యాప్తంగా క్రైస్తవులు మట్టల ఆదివారాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణం మరియు గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఈత మట్టలతో ఊరేగింపులు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తుల రద్దీ కనిపించింది. మండల కేంద్రమైన పుల్లలచెరువులో క్రైస్తవ భక్తి భావాలు ఉట్టిపడేలా తెలుగు బాప్టిస్ట్ సంఘం సందేశ్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా ర్యాలీ ఆదివారం అందరినీ ఆకట్టుకుంది. గుడ్ ఫ్రైడేకు ముందు జరిగే మట్టల ఆదివారము ఆచారంలో భాగంగా చిన్నారులు వీధి వీధి తిరుగుతూ "హోసన్నా జయం... హోసన్నా జయం... రాజుల రాజుకే జయం... క్రీస్తు రాజుకే జయం..." అంటూ నినాదాలు చేస్తూ భక్తి శ్రద్ధలతో జయధ్వానాలు చేశారు. చిన్నారుల ఉత్సాహం, వారి స్వచ్ఛమైన భక్తి భావాలు చూసిన స్థానికులు కూడా కాసేపు ఆగి ఆశీర్వాదాలు అందించారు. చేతుల్లో ఆకుల కొమ్మలు, క్రైస్తవ చిహ్నాలతో అలంకరించుకున్న విద్యార్థులు శాంతి, ప్రేమ, సహనానికి ప్రతీకగా నిలిచారు. గ్రామంలోని ప్రధాన వీధులన్నింటిలో ర్యాలీ కొనసాగుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా సందేశ్ స్కూల్ టీచర్ బడిపాటి యేసురత్నం మాట్లాడుతూ గుడ్ ఫ్రైడేకు ముందు జరిగే మట్టల ఆదివారము క్రైస్తవ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. యేసు క్రీస్తు యెరూషలేములో ప్రవేశించినప్పుడు ప్రజలు "హోసన్నా" అంటూ స్వాగతం పలికిన సంఘటనను స్మరించుకునే ఆచారమే మట్టల ఆదివారమని వివరించారు. చిన్నారుల్లో భక్తి, సేవాభావాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ ర్యాలీకి సహకరిస్తూ పిల్లలను ప్రోత్సహించడం విశేషంగా నిలిచింది. మొత్తంగా పుల్లలచెరువు1 మండలంలో ఆదివారం ఆధ్యాత్మిక ఉత్సాహం నిండిన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు లింగంగుంట్ల మరియదాస్, దొరడ్ల యోగయ్య, ఆరేవుల రాజశేఖర్ ప్రతాప్ (జెన్ను), లింగంగుంట్ల నిరీక్షణ్ పాల్గొన్నారు.

# బహుజనుల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం --ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

**జీలుగుమిల్లి, (తెలుగు రాష్ట్రం ప్రతినిధి) :**





బడుగు బలహీన వర్గాల కోసం 44 సంవత్సరాల క్రితం దివంగత నాయకులు నందమూరి తారక రామారావు మదిలోనుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం దర్భ గూడెంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కేకును కట్ చేసి పార్టీ పుట్టినరోజు వేడుకలు చేశారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ 44 ఏళ్ల క్రితం చిన్న మొక్కగా నాటిన తెలుగుదేశం పార్టీ మహావృక్షంగా ఎదిగి ఎందరికో రాజకీయ భిక్షను పెట్టి పేద ప్రజల పక్షాన నిలబడిన పార్టీ అని అన్నారు. మహిళలకు ఆస్తిహక్కు, మండలాలను ఏర్పాటు చేయడం, వృద్ధులకు పింఛన్లు ప్రారంభం, రెండు రూపాయలకే కిలో బియ్యం, ఇల్లు లేని నిరుపేదకు పక్కా ఇళ్లను కట్టించడం, ఇలా కూడు గూడు నీడ అనే నినాదంతో దివంగత నాయకులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీని బహుజనలంతా ముందుకు తీసుకు వెళుతూ దిన దినాభివృద్ధి చెందుతున్నామని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హోప్ మినిస్ట్రీస్ ప్రతినిధులు గద్దం సామ్యూల్ జాషువా ఆధ్వర్యంలో పంచాయతీలోని 86 మంది మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న హోప్స్ మినిస్ట్రీస్ ప్రతినిధులను వారు అభినందించారు. కుట్టు మిషన్లను ఉపయోగించుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఉండవల్లి సోమసుందరం, ముప్పిడి సురేష్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు పీతల వెంకటేశ్వరరావు, కార్యదర్శి జంగా రాఘవరెడ్డి, పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీనివాస్, పోలవరం నియోజకవర్గంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు చాప రవి, గుడెల్లి లక్ష్మీనారాయణ, పంపన వెంకటేశ్వరరావు, జుజ్జువరపు నరసింహమూర్తి, పైడిమాల కృష్ణ, పీతల నాగేశ్వరరావు, మరిది పండు, ఆకిరెడ్డి ప్రసాద్, చిలకపండు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు..

# కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ గా ఎం ఎన్ హరిందిర ప్రసాద్ నియామకం

**కాకినాడ, మార్చ్ 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**



జిల్లా నూతన కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ గా ఎం.ఎన్. హరిందిర ప్రసాద్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీలో భాగంగా ఈ నియమాకం జరిగింది. ఇప్పటివరకు కాకినాడ జిల్లా కలెక్టర్ గా విశేష సేవలు అందించిన సన్మోహన్ సగిలి ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ ఏపీ ఈ డి బి సీఈఓ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు.తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎంఎన్ హరిందిర ప్రసాద్ 2015 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన యూపీ ఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలు జాతీయస్థాయిలో 93వ ర్యాంకు సాధించి ఆంధ్రప్రదేశ్ కేడర్ ను ఎంచుకున్నారు. గతంలో ఆయన కేంద్ర ఎన్నిక కమిషనర్ లోను విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ గాను కీలక బాధ్యతలు నిర్వహించి మంచి గుర్తింపు పొందారు. పరిపాలనలో అనుభవం ఉన్న హరిందిర ప్రసాద్ నేతృత్వంలో కాకినాడ జిల్లా అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం కావాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు

# తెలుగోడి ఆత్మగౌరవం నుంచి టీడీపీ పుట్టింది
## టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల

**కాకినాడ, మార్చి 29( తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**





తెలుగోడి ఆత్మగౌరవం నుండి తెలుగుదేశం పార్టీ పుట్టిందని దానికి కార్మిక, కర్షక, రైతు, మహిళలందరూ కలిసి సంచలన విజయానికి సహకరించారని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం కాకినాడలో జిల్లా టీడీపీ కార్యాలయంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షత వహించి ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఉన్న పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, పార్టీ నాయకులు గుణ్ణం చంద్రమౌళి, రామదేవు సీతయ్య దొర, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నాడు అన్న నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని యావత్ ప్రపంచంలో దశదిశల వ్యాప్తి చెందేలా చేసిన మహోన్నత వ్యక్తి రామారావు అని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ పెట్టిన పథకాలే ఇప్పటికీ అమలు చేయడం యావత్ దేశంలోనే ఒక రికార్డుగా నిలిచిందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని, తెలుగుదేశం మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాడిలో పెట్టిన ఘనత ఎన్టీఆర్ ఘనతని బహుజనానంతర కాలంలో ఆంధ్రప్రదేశ్ కు శిల్పిగా మారి రాజధాని నిర్మాణంలో అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం చంద్రబాబని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో కెసిఆర్, రేవంత్ రెడ్డిలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం అవ్వడానికి తెలుగుదేశం క్రమశిక్షణ ఒక కారణమన్నారు. అంతకు ముందు జిల్లా పరిషత్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు దగ్గర పూలమాలలు వేసి నివాళు లర్పించి టీడీపీ కార్యాలయానికి బయలుదేరి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, వి బద్రి, సుంకర పావని, వివై దాసు, సరిపెల్ల రాజేష్, బోళ్ల కృష్ణమోహన్, కోర్పు సాయి తేజ, జహీరుద్దీన్ జిలాని, నులుకుర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్టపాలెం రహదారి నిర్మాణ పనులు ప్రారంభం
## హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

**అనంతగిరి: మార్చి29 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**



అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం చిలకల గడ్డ పంచాయతీ మెట్టపాలెం నుంచి దాసరి తోట వెళ్ళే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించడంతో స్థానిక పివిటిజి,గదభ ఆదివాసి గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గత 11 నెలల క్రితం గౌరవ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు శంకుస్థాపన చేసిన ఈ రహదారిని సంవత్సరం అవుతున్న పనులు ప్రారంభించలేదని, వర్షాలు పడక ముందే పనులు ప్రారంభించాలని మెట్టపాలెం ఆదివాసి గిరిజనులు అనేకసార్లు ఆందోళన నిర్వహించడం జరిగింది కానీ సంబధిత అధికారులు స్పందించకపోవడం వల్ల నిన్ను విశాఖ లో జీవీఎంసీ వద్ద డోలీలతో ఆందోళన చేయడంవల్ల స్పందించిన పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్ డిపార్ట్మెంట్ వారు ఈ రోజు దాసరి తోట నుండి మెట్టపాలెం వెళ్లే రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. నాలుగు కిలో మీటర్ల రహదారి సుమారు 3కోట్ల 77 లక్షల11 వేల రూపాయలు బీటీ రోడ్డు పనులు మొదలుపెట్టారు. ఈమేరకు స్థానికులు శోభ శివ శోభ మధు.మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికీ ప్రజప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# తెలుగు ప్రజల ఆశాజ్యోతి తెలుగుదేశం
## టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో వక్తలు

**పుల్లలచెరువు, మార్చి 29 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి ) :**





తెలుగు ప్రజల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ అని పలువురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులో ఆదివారం నాడు టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీనియర్ ఎన్టీఆర్ 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. కాగా అప్పటినుంచి ఇప్పటివరకు అన్ని రకాలుగా రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పొట్ల గోవిందు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు మేడికొండ లక్ష్మి నారాయణ, టిడిపి నాయకులు ఉప్పల హనుమంతరావు, గజ్జల్లి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు మేడికొండ రాధాకృష్ణ, కొలుకులూరి కుమార్, కాయకోకుల ఇదెమ్మ, పుల్లలచెరువు పట్టణ అధ్యక్షులు మేడికొండ అనిల్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి బాదరయ్య, కాయ కోకుల యల్లయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య, బలి గొడుగు కృష్ణమూర్తి లు మరియు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోనూ టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.







తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



జగ్గయ్యపేట, మార్చి 29 (తెలుగురాష్ట్రం విలేకరి): పట్టణంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి నివాసం నుండి భారీ ర్యాలీగా ప్రారంభమై ముక్త్యాల రోడ్డు మీదుగా ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుని, అక్కడ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం ఉక్కుకళా వేదికలో నిర్వహించిన సభలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి 44 ఏళ్ల ప్రయాణాన్ని ప్రతిబింబించే విధంగా డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఇచ్చిన ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా పార్టీకి సేవలందించిన సీనియర్ కార్యకర్తలను ఘనంగా సన్మానించి వారికి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ 1982 మార్చి 29న స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రాజకీయాలనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. లోకసభలో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన తెలుగుదేశం పార్టీ, దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటులో కూడా ముఖ్యపాత్ర పోషించిందన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాజకీయం సామాన్య ప్రజల ముంగిటికి చేరిందని, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించబడినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పార్టీ విశేష కృషి చేసిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పగా, నారా చంద్రబాబు నాయుడు తెలుగువారి మేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పార్టీ మరింత బలోపేతం అవుతోందన్నారు. నారా లోకేష్ ప్రజల మధ్య పాదయాత్ర చేసి వారి సమస్యలను తెలుసుకొని, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆదుకుంటున్నారని తెలిపారు. చివరగా, తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు, మల్లెల సీతమ్మ, రంగాపురం రాఘవేంద్ర, మేక వెంకటేశ్వర్లు, నూకల కుమార్ రాజా, మైనేని రాధాకృష్ణ, కట్ట నరసింహారావు, సంక వెంకట్రావు, కన్నెబోయిన రామలక్ష్మి, దూళిపాల లక్ష్మణరావు, కర్రీ శేషగిరిరావు(చిన్న), నాయిని రజిని, గొట్టే నాగరాజు, సాదుపాటి రాజు, దువ్వల రామకృష్ణ, కుసుమలత, రామ్ ప్రసాద్ సూర్యదేవర, కుకుట్ల రామలింగం, గింజుపల్లి రమేష్, షేక్ అక్బర్, షేక్ ఉమర్, సయ్యద్ అన్వర్, రాజా, పేరం సైదేశ్వరరావు, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించిన సుందర రావు కు అభినందన సత్కారం



జగ్గయ్యపేట, మార్చి 29 (తెలుగురాష్ట్రం విలేకరి): బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సీనియర్ న్యాయవాది అన్నెపాగ సుందర రావు ను జగ్గయ్యపేట నియోజకవర్గం ఏపీఎంపీఏ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆదివారం సత్కరించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సుదీర్ఘ కాలం పని చేయడంతో పాటు ఇటీవల నందిగామ జ్యూరిడిక్షన్ లో ఉన్న పెనుగంచిప్రోలు మండల సివిల్ కేసులను జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలోకి తీసుకురావడంలో సుందరావు చేసిన విశేష కృషిని అసోసియేషన్ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్ అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయన న్యాయవాదుల సమస్యల పరిష్కారంతోపాటు, వారి అవసరాలను తీర్చటంలో చేసిన కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా అన్నెపాగ సుందర రావు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతంగా న్యాయవాదు ల్లోకి, ప్రజలకు తెలియజేయడం లో పాత్రికేయులు ఎంతో సహకరించారని, వారికి తాను సర్వదా కృతజ్ఞుడిని అని చెప్పారు. న్యాయవాదుల సమస్యలతో పాటు పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మీడియా తన సేవలను గుర్తించటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఏపీఎంపీఏ ప్రతినిధులు కళ్యాణపు సూర్య ప్రకాష్, మెటికల శ్రీనివాసరావు, కరిసే మధు, హనుమంతు, శ్రీరామ్ సింగ్, సోమేశ్వరరావు, ఐ.శ్రీనివాస్, కే.నాగరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ( కొండ) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



పోలవరం మార్చి 29 (తెలుగు రాష్ట్రం విలేకరి) : పోలవరం మండలంలోని పట్టిసీమ, కొత్త పట్టిసీమ ,గూటాల గ్రామాలలో టిడిపి మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ( కొండ) ఆధ్వర్యంలో దేశం పార్టీ 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పోలవరం ఏటిగట్టు సెంటర్ వద్ద, పట్టిసీమ, కొత్త పట్టిసీమ గూటాల గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు వెంకటరమణ( కొండ) మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు. ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పాపోలు గణపతి రత్తయ్య, మాజీ జెడ్పిటిసి కుంజం సుభాషిని, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఐ టీడీపీ మండల అధ్యక్షులు కోడి శ్రీనివాస్, పాత పట్టిసీమ గ్రామ కమిటీ అధ్యక్షులు పూడి సత్యనారాయణ, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, కొత్త పట్టిసీమ గ్రామ కమిటీ అధ్యక్షులు పతివాడ శ్రీను, మండల వైస్ ప్రెసిడెంట్ డోకల నాగేశ్వరరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు పివివి సత్యనారాయణ, ఎస్సీ సెల్ నియోజవర్గం ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు , పట్నాల నారాయణరావు, మాదేపల్లి నరేష్, పోలవరం, పట్టిసీమ, గూటాల టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానుభావుడు ఎన్టీఆర్ : మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు మార్చి 29 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లోని గాంధీ బొమ్మల సెంటర్లో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంచడంతోపాటు సంక్షేమాన్ని అమలు చేసిన మహానుభావుడు ఎన్టీ రామారావు అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పాలకొల్లులోని గాంధీ బొమ్మల సెంటర్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు,కి కాంస్య విగ్రహానికి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు.

## మట్టి అక్రమ తవ్వకాలు,రవాణా నియంత్రణపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష,



ఏలూరు న్యూస్, తెలుగు రాష్ట్రం ప్రతినిధి, మార్చ్ 29.

ఏలూరు జిల్లాలో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు,స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం జిల్లాలో మట్టి అక్రమ త్రవ్వకాలు,రవాణా నియంత్రణపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు,ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిలాల్లో కాలువలు,చెరువు గట్లు,తదితరాల ప్రదేశాల నుండి అనుమతి లేకుండా మట్టిని అక్రమంగా తవ్వి,రవాణా చేయడం చట్టరీత్యా నేరమని,ఆలా చేసేవారిని ఉపేక్షించేది లేదన్నారు.,అక్రమంగా మట్టి తవ్వకాలు కారణంగా కాలువలు,చెరువుల గట్లు బలహీనమవుతాయన్నారు,. జిల్లాలో మట్టి అక్రమ తవ్వకాలు,రవాణా నియంత్రణకు ఇరిగేషన్,రెవిన్యూ,పోలీసు అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,గట్టి నిఘా పెట్టాలని,ఎవరైనా అనుమతి లేకుండా మట్టిని తవ్వి,రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయాలన్నారు, రైతులు వారి పొలాలలో అవసరాలకుగాను సంబంధిత తహసీల్దార్ల వద్ద నుండి మే నెలాఖరులోగా అనుమతి తీసుకుని మట్టిని తరలించుకోవచ్చన్నారు,ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవప్రకాష్, జిల్లాలోని తహసీల్దార్లు,ఇరిగేషన్,గనులు శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



టీ.నర్సాపురం తెలుగు రాష్ట్రం ప్రతినిధి, మార్చ్ 29.

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ అని, ఆ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ప్రతి కార్యకర్త లక్ష్యం కావాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం, తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలోని ఎస్సీ పేట కాలనీ పార్టీ కార్యాలయంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా తోట లక్ష్మీనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు తెలుగు గర్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలనే మహత్తర లక్ష్యంతో ఈ పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. నేడు పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకోవడం ప్రతి తెలుగుదేశం సైనికుడికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.అలాగే సామాన్య ప్రజల అభివృద్ధి కోసం, వారి ఆత్మగౌరవం కోసం టీడీపీ ఎన్నో విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసిందని కొనియాడారు. కష్టకాలంలోనూ, విజయాల్లోనూ పసుపు జెండాను గుండెల్లో పెట్టుకుని కాపాడుతున్న ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి, ప్రజల ఆశయాల నెరవేర్పు కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రెసిడెంట్ మాధ్యాహ్నపు సురేష్, తోట పండు,నాయుడు, తోట శ్రీను, మన్నెం దుర్గారావు,కాసగాని వీర్రాజు,పాపచారి వీరేషలింగం,అబ్బదాసరి పండు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.**

**ప్రజావైద్యశాల,నేత్ర కంటి ఆసుపత్రి వైద్యులచే పరీక్షలు,ఉచితంగా మందులు పంపిణీ..**







పోలవరం, మార్చి 29. (తెలుగు రాష్ట్రం విలేఖరి)

ప్రస్తుత పరిస్థితిలలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జంగారెడ్డిగూడెం ప్రజావైద్యశాల వైద్యులు డా కె సుబ్బారావు సూచించారు. ఆదివారం మండలం లోని ఇటికలకోట గ్రామపంచాయతీ కార్యాలయంలో "పీపుల్స్ హెల్త్ సొసైటీ,ఆదివాసీ విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ప్రజా వైద్యశాల, నేత్ర కంటి ఆసుపత్రి బొమ్మూరు వైద్యులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ వైద్య శిబిరాన్ని వైస్ ఎంపీపీ మొడియం సింగరాజు, ఇటికలకోట మాజీ ఎంపీటీసీ సున్నం గంగాజలం, వింజరం సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి లు రిబ్బన్ కత్తిరించి వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం ను ఇటికలకోట గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు విశేషంగా స్పందించి హాజరయ్యారు.ఈ శిబిరంలో కంటి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం (షుగర్), హీమోగ్లోబిన్, పిల్లల ఆరోగ్య పరీక్షలు,గర్భిణీ స్త్రీల పరీక్షలు నిర్వహించారన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యులు ప్రత్యేక సలహాలు సూచనలు తెలియజేశారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారనీ తెలిపారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన జంగారెడ్డిగూడెం ప్రజావైద్యశాల వైద్యులు డా కె సుబ్బారావు, ప్రముఖ మత్తు వైద్యులు డా కె వజ్రకిరణ్, నేత్ర కంటి ఆసుపత్రి వైద్యులు డా సతీష్ లు పాల్గొని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.వ్యక్తిగత శుభ్రత, పోషకాహారం,వ్యాధుల నివారణపై సూచనలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు తక్కువగా ఉండటంతో ఈ శిబిరం ప్రజలకు ఎంతో మేలు చేసిందని వైస్ ఎంపీపీ మిడియం సింగరాజు,ఇటికలకోట మాజీ ఎంపీటీసీ సున్నం గంగాజలం, వింజరం సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు , ఆదివాసీ విజ్ఞాన కేంద్రం సభ్యులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రజలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తామ బాలరాజు, బొరగం భూచంద్రరావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మడివి చలపతిరావు, యువజన నాయకుడు టి అశోక్ , మహిళా నాయకులు కారం రామలక్ష్మి,మెడికల్ వాలంటీర్ సి హెచ్ సాయిసత్యదుర్గ,గ్రామస్తులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా దళిత పేటలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్కా ఆనందబాబు**



నర్సాపురం, మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

మండల పరిధిలోని రుస్తుంపాద గ్రామంలో దళిత పేటలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.దళిత పేట లో గ్రామ టిడిపి ప్రెసిడెంట్ మీసారపు భాస్కరరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే ఎస్సీలకు న్యాయం జరిగిందని ఎస్సీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎస్సీలను ఆదుకున్న పార్టీ టీడీపీ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి నాయకులకు అండగా ఉంటున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నర్సాపురం తెలుగుదేశం పార్టీ మరింతగా బలపడిందని కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ రామరాజు పార్టీని మునుముందుకు తీసుకు వెళుతున్నారని నక్కా ఆనందబాబు అన్నారు ఈ కార్యక్రమంలో దాసరి సురేష్, బోధి పల్లయ్య మండ సత్తిబాబు, తరపట్ల పెద్దిరాజు, ఎస్సీ మహిళలు గ్రామ పెద్దలు పిల్లలు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వివాహ వ్యవస్థ చరిత్ర చాలా పురాతనమైనది

**త్రిశూల్ మ్యాట్రిమోనీ ను ప్రారంభించిన కేంద్రమంత్రి, ఎమ్మెల్యే, మండలి చైర్మన్**







భీమవరం : మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిది )

వివాహ వ్యవస్థ చరిత్ర చాలా పురాతనమైనదని, కుటుంబాల మధ్య బంధాన్ని, బంధుత్వాలను కాపాడుకోవడానికి సామాజిక స్థిరత్వం కోసం వివాహాలు, సంబంధాలు నిర్ణయించడం ఆరంభమైందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు అన్నారు. త్యాగరాజ భవనంలో త్రిశూల్ మ్యాట్రిమోనీ లోగోను కేంద్రమంత్రి, ఎమ్మెల్యే, మండలి చైర్మన్ లు ప్రారంభించారు. పెళ్లి కూతురు తండ్రిగా ఎమ్మెల్యే అంజిబాబు, పెళ్లి కుమారుడు తండ్రిగా మండలి చైర్మన్ మోషేను రాజు మధ్యవర్తిగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వ్యవహరించి నిశ్చితార్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు.త్రిశూల్ మ్యాట్రిమోనీ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి రూ లక్ష 50 వేలు సహాయం

**ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి .. ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం : మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి బాధితులకు సహాయ సహకారాలను అందించడం గొప్ప విషయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఇటీవలే భీమవరంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఆబోతుల యాశ్వంత్ కు సంస్కార్ స్కూల్ డైరెక్టర్ నందమూరి రాజేష్ వారి మిత్ర బృందం తెలిసి రూ లక్ష 50 వేలను ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అంజిబాబు చేతులమీదుగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రమాదాలు అనేవి అనుకోకుండా సంభవిస్తాయని, ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, అతి వేగం ప్రమాదకరమన్నారు. ఇంటర్ చదువుతున్న యాశ్వంత్ రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందడం బాధాకరమని, వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా కృషి చేస్తానని అన్నారు. దాత నందమూరి రాజేష్, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఆబోతుల రమణ కూలి పని చేసుకుంటూ వాళ్ళ కుమారుడు యాశ్వంత్ ను ఇంటర్ చదవించుకుంటున్నారని, ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై తలకు బలమైన గాయమైందని, ప్రస్తుతం భీమవరంలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ విషయంపై మా మిత్రులను సంప్రదించగా హైదరాబాద్, బెంగళూర్, యుఎస్ఏ నుంచి రూ లక్ష 50 వేలు అందించారని, ఆ కుటుంబ సభ్యులను ఈ సహాయాన్ని అందించామన్నారు. ఏపీఐఐసీ డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ బాధితులకు మేమంతా అండగా ఉంటామని, రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## అమరావతి రాజధాని వ్యతిరేకి జగన్ - మంత్రి నిమ్మల.

**రూ. 23.64 కోట్లతో పెదలంక, కనకాయలంక గ్రామాల్లో బ్రిడ్జిలకు శంకుస్థాపన.**

**లంక గ్రామాలకు శాశ్వతంగా తీరనున్న వరద కష్టాలు**



పాలకొల్లు,మార్చి 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

చారిత్రాత్మక అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేందుకు జరిగిన చర్చకు రాకుండా పారిపోయిన ద్రోహి జగన్కు పార్టీ నడిపే హక్కు లేదని, రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలంలో పెదలంక, కనకాయలంక గ్రామాల్లో 23.64 కోట్లతో చేపట్టే, రెండు బ్రిడ్జిల పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి రామానాయుడుకు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. నిలువెత్తు గజమాల వేసి అభిమానాన్ని చాటుకున్నారు. కొందరు మరింత ఉత్సాహంతో జై నిమ్మల అంటూ ఎత్తుకున్నారు కూడా. పండుగ వాతావరణం లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు కనకాయలంక కాజ్వే వద్ద 22 కోట్లతో తలపెట్టిన వంతెన మంత్రి రామానాయుడు వల్లే సాధ్యపడిందని, ఎన్నో ఏళ్ల నాటి కల తీరబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్నాయి అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయిక వల్ల మాత్రమే నన్నారు. కనకాయలంక, పెదలంక గ్రామ ప్రజలకు వరద కష్టాలు శాశ్వతంగా తొలగించేలా, కాజ్వే వద్ద వంతెనల నిర్మాణం చేస్తున్నామన్నారు.వైసీపీ ప్రభుత్వంలో వరదలు, తుపాన్ల వంటి పరిస్థితుల్లో భాదితులకు ఎటువంటి సాయం అందలేదని, నేడు కూటమి ప్రభుత్వంలో ఇంటి గడప ముందుకు వరద నీరు రాకుముందే సాయం అందించామన్నారు. వరదల సమయంలో పశు వులకు పశుగ్రాసాన్ని సైతం అందించామన్నారు. రాజకీయ నాయకుడిగా కాకుండా, క్రిమినల్ నాయకుడిగా జగన్ ఆలోచనలు ఉన్నాయన్నారు. అమరావతి కాదు మూడు ముక్కలు అంటూ, ఐదేళ్ల కాలంలో మూడు ఇటుకలు పెట్టలేదన్నారు.అమరావతి రాజధాని అని151 స్థానాలు వచ్చాక మూడు ముక్కల ఆట ఆడాడన్నారు.నాడు మూడు రాజధానులు అంటూ మూడుముక్కలాట ఆడి, ప్రజలను ముప్పుతిప్పలు పెట్టాడని,గవర్నర్ ప్రసంగానికి హాజరైన జగన్, అమరావతి రాజధాని చట్టబద్ధత కల్పించే తీర్మాన సభకు రాకపోవడం, ఎప్పటికీ అమరావతి రాజధానికి వ్యతిరేకి అనే ప్రజలకు అర్థమవుతుందన్నారు. అమరావతి రాజధానికి ఆమోదయోగ్యం తెలిపి, అధికారంలోకి వచ్చాక ప్లేట్ పిరాయించడం జగన్ దగా కోరు విధానాలకు నిదర్శనమన్నారు.

## కాళీపట్నం పడమరలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



మొగల్తూరు మార్చి 29(తెలుగు రాష్ట్రం విలేఖరి):

మొగల్తూరు మండలం కాళీపట్నం పడమర గ్రామంలోనితెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జోగి రాధాకృష్ణ(పండు) మాట్లాడుతూ..టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మన ఇంటి పండుగ దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ...టీడీపీ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళ' అనే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతున్నా అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసి సీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి గ్రామ అధ్యక్షుడు జక్కంశెటి ఏడుకొండలు మాట్లాడుతు..తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అన్నారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అని నినదించిన అన్నా ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు వెళుతున్నామన్నారు.టీడీపీ ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన, బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు.దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మరియు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో కాళీపట్నం పడమరశివాలయం చైర్మన్ జక్కంశెటి రామస్వామి, మోక శ్రీనివాసు, చూరపు బలరాం, కొప్పునీడి శంకర్, కడలి ముత్యాలరావు, కవురు సత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
మార్చి 30
సోమవారం 2026


# అదరగొట్టిన రోహిత్, రికెల్టన్..

## ముంబయి శుభారంభం - కెకెఆర్‌పై ఘన విజయం



ముంబయి : ఐపిఎల్ 2026లో భాగంగా కెకెఆర్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముంబయి లోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కెకెఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేయగా.. ముంబయి ఇండియన్స్ మరో 5 బంతులు మిగిలుండగానే (19.1 ఓవర్లలో) 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

రోహిత్ శర్మ (38 బంతుల్లో 78; 6 ఫోర్లు, 6 సిక్సర్లు), ర్యాన్ రికెల్టన్ (43 బంతుల్లో 81; 4 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసకర అర్ధ శతకాలతో ముంబయి గెలుపును ఖరారు చేయగా.. ఆతర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (8 బంతుల్లో 16; 3 ఫోర్లు), తిలక్ వర్మ (14 బంతుల్లో 20; 4 ఫోర్లు), హార్దిక్ పాండ్యా (11 బంతుల్లో 18 నాటౌట్; 3 ఫోర్లు), నమన్ ధిర్ (2 బంతుల్లో 5 నాటౌట్; ఫోర్) మ్యాచ్‌ను లాంఛనంగా ముగించారు.

కెకెఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి, సునీల్ నరైన్ తలో వికెట్ తీయగా.. రికెల్టన్‌ను అనుకూల్ రారు అద్భుతమైన డైరెక్ట్ త్రోతో రనౌట్ చేశాడు.

అంతకుముందు రహానే (40 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 67 పరుగులు), ఫిన్ అలెన్ (17 బంతుల్లోనే 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 37 పరుగులు), అంగ్రిష్ రఘువంశీ (29 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగులు), రింకూ సింగ్ (21 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 33 నాటౌట్) సత్తా చాటడంతో కేకేఆర్ భారీ స్కోర్ చేసింది. కేకేఆర్ ఇన్నింగ్స్‌లో కెమరూన్ గ్రీన్ (18) ఒక్కడే నిరాశపరిచాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ (4-0-39-3), ట్రెంట్ బౌల్ట్ (4-0-38-0) అద్భుతంగా బౌలింగ్ చేయగా..హార్దిక్ పాండ్యా ఓ వికెట్ తీశాడు.

# విరుచుకుపడ్డ విరాట్ .. ఛేజింగ్ మాస్టర్ ప్రభంజనం ..!

క్రీడలు : ఐపిఎల్‌లో ఈసారి మరింత కఠినమైన పోటీ ఎదురవుతుందని ముందుగానే హెచ్చరించిన విరాట్ కోహ్లీ తన మాటలను మైదానంలోనే నిజం చేసి చూపించాడు. "100 శాతం కాదు.. 120 శాతం ఇవ్వాలి" అని సహచరుల్లో జోష్ నింపిన అతడు, సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. చేజింగ్‌లో తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్న కోహ్లీ .... ఇన్నింగ్స్‌ను సమతూకంగా నడిపిస్తూ అవసరమైనప్పుడు భారీ షాట్లతో ప్రత్యర్థి బౌలర్లపై దాడి చేశాడు. తొలి మ్యాచ్‌లోనే అర్ధశతకం సాధించి, ఈ సీజన్‌లో తన ఫామ్ కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చాడు. ఒకవైపు దేవ్‌దత్ పడిక్కల్ దూకుడుగా ఆడుతుండగా, మరోవైపు కోహ్లీ స్థిరత్వంతో జట్టును నిలబెట్టాడు. రాజత్ పటిదర్ ఔటైన తర్వాత మరింత వేగం పెంచి చివరి వరకూ నిలబడి జట్టును విజయానికి చేర్చాడు. టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత కోహ్లీ, అలాగే రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే, ఐపీఎల్‌లో కోహ్లీ ప్రదర్శన చూస్తున్న అభిమానులు మళ్లీ అతడు టీ20ల్లోకి రావాలని కోరుకుంటున్నారు. ఇటీవల వన్డేల్లోనూ అతడు అద్భుత ఫామ్‌లో ఉండడం, ఫిట్‌నెస్ పరంగా మెరుగ్గా ఉండటం ఈ ఆశలను మరింత పెంచుతోంది. ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు అవకాశం దక్కితే ఆడతానని కోహ్లీ చెప్పడం కూడా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఇదిలా ఉండగా .... ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తాడు. "అతడే మా నంబర్‌వన్ ఛేజింగ్ మాస్టర్. పరిస్థితులను అర్థం చేసుకోవడంలో అతడికి సాటి లేరు. అతడితో కలిసి ఆడటం గర్వంగా ఉంటుంది" అని పేర్కొన్నాడు. మైదానంలో కోహ్లీ చూపించే ఉత్సాహం ఇప్పటికీ తగ్గలేదని మరోసారి స్పష్టమైంది. ఫీల్డింగ్‌లోనూ, బ్యాటింగ్‌లోనూ అతడి ఎనర్జీ జట్టుకు ప్రేరణగా నిలుస్తోంది. అందుకే అభిమానులు మరోసారి గర్వంగా "కింగ్ ఈజ్ బ్యాక్" అంటున్నారు.



**అనుష్కకు కోహ్లీ ఫ్లయింగ్ కిస్!**

ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ఎ)తో జరిగిన తొలి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో కీలక పాత్ర పోషించిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. మ్యాచ్ ముగిసిన అనంతరం తన భార్య, నటి అనుష్క శర్మకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చి తన ప్రేమను చాటుకున్నాడు.బెంగళూరు వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ నిర్దేశించిన 202 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆర్సీబీ అలవోకగా ఛేదించింది. సుమారు 10 నెలల తర్వాత టీ20 క్రికెట్ ఆడుతున్న విరాట్ కోహ్లీ (38 బంతుల్లో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతడికి దేవదత్ పడిక్కల్ (26 బంతుల్లో 61), రజత్ పటీదార్ (12 బంతుల్లో 31) మెరుపు ఇన్నింగ్స్‌లు తోడవడంతో మరో 26 బంతులు మిగిలి ఉండగానే ఆర్సీబీ విజయం అందుకుంది. విజయం ఖాయమయ్యాక, స్టాండ్స్‌లో ఉన్న అనుష్క శర్మ వైపు చూస్తూ కోహ్లీ ఫ్లయింగ్ కిస్ ఇచ్చాడు. ఆమెతో పాటు ఆర్సీబీ మహిళల జట్టు కెప్టెన్ స్మృతి మంధాన కూడా ఉండటం విశేషం. ఈ దృశ్యానికి స్టేడియంలోని ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభించింది.



అంతకుముందు బ్యాటింగ్ చేసిన హైదరాబాద్, కెప్టెన్ ఇషాన్ కిషన్ (38 బంతుల్లో 80), చివర్లో అనికేత్ వర్మ (18 బంతుల్లో 43) రాణించడంతో 9 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో జాకబ్ డఫ్ఫీ, రొమారియో షెపర్డ్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

# సన్‌రైజర్స్ కొంపముంచిన ఆ రెండు 'క్యాచ్'లు..!

**హైదరాబాద్ : ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదటి మ్యాచ్‌లోనే పరాజయం చవిచూసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఎస్ఆర్‌హెచ్ ఓటమికి బౌలర్లు విఫలం కావడం ఓ కారణమైతే.. 'క్యాచ్‌లు' ప్రధాన పాత్ర పోషించాయి. ఒకదశలో 240ం స్కోరు నమోదు చేస్తారేమోనని అభిమానులు భావించారు. కానీ, 201 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. ఇక ఆ 200ం టార్గెట్‌ను కాపాడుకొనే క్రమంలో వచ్చిన 'క్యాచ్' ఛాన్స్‌ను వదిలేసి ప్రతిఫలం మూటగట్టుకున్నారు. రెండింటిలోనూ సన్‌రైజర్స్ ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ పాత్రధారి కావడం గమనార్హం.**



### క్లాసెన్ క్యాచ్.. వివాదాస్పదం

ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్‌లో 14వ ఓవర్‌ను రొమారియో షెఫర్డ్ వేశాడు. తొలి బంతినే హెన్రిచ్ క్లాసెన్ భారీ షాట్‌కు యత్నించాడు. బౌండరీ లైన్ వద్ద అద్భుతంగా ఒడిసిపట్టాడు. కానీ, అతడు అందుకునే సమయంలో బౌండరీ లైన్ వద్ద ఉన్న కుషన్ తాకినట్లు అనిపించింది. అయితే, థర్డ్ అంపైర్ సమీక్షలో మాత్రం అలాంటిదేమీ లేదని తెలుస్తూ.. క్లాసెన్‌ను ఔట్‌గా ప్రకటించాడు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. బంతిని పట్టుకున్నప్పుడు బౌండరీ లైన్‌ను సాల్ట్ తాకినట్లు స్పష్టంగా కనిపించిందంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారు. ఫోర్త్ అంపైర్‌తో క్లాసెన్ (31: 22 బంతుల్లో) కూడా కాస్త అసహనం వ్యక్తం చేస్తూ చర్చించడం కనిపించింది. అప్పటికి ఎస్ఆర్‌హెచ్ 13.1 ఓవర్లలో 126/4 స్కోరుతో ఉంది. ఆ తర్వాత మిగతా 41 బంతుల్లో 75 పరుగులు చేసింది. ఒకవేళ క్లాసెన్ ఉండుంటే కచ్చితంగా స్కోరుబోర్డుపై 240ం పరుగులు కనిపించేవి.

# చాంపియన్ సబలెంక



ఫైనల్లో కొకా గాఫ్‌పై గెలుపు
మయామి ఓపెన్ 2026

మయామి (యుఎస్‌ఏ) : మయామి ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ వరల్డ్ నం.1, టాప్ సీడ్ అరినా సబలెంక (బెలారస్) సొంతమైంది. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో అమెరికా యంగ్‌స్టర్, వరల్డ్ నం.4 కొకా గాఫ్‌పై 6-2, 4-6, 6-3తో అరినా సబలెంక ఘన విజయం సాధించింది. మూడు సెట్ల పాటు ఉత్కంఠగా సాగిన అంతిమ సమరంలో బెలారస్ భామ పైచేయి సాధించింది. ర్యాలీలు, నెట్ గేమ్‌తో కొకా గాఫ్‌ను ఇరకాటంలో పడేసిన సబలెంక.. పవర్‌ఫుల్ సర్వ్‌లతో అమెరికా అమ్మాయిని మట్టి కరిపించింది. 3 ఏస్‌లు, 4 బ్రేక్ పాయింట్లు సాధించిన సబలెంక.. మూడు సెట్ల సమరంలో ఆధిపత్యం చెలాయించింది. పాయింట్ల పరంగా 94-82తో కొకా గాఫ్‌పై సబలెంక స్పష్టమైన పైచేయి సాధించింది. సబలెంక 16 గేమ్‌లు గెలుపొందగా, కొకా గాఫ్ 11 గేమ్‌లు నెగ్గింది. కొకా గాఫ్ సర్వ్‌ను బ్రేక్ చేసి తొలి సెట్లో ఆధిక్యం సాధించిన సబలెంక.. అదే జోరుతో సెట్‌ను ఖాతాలో వేసుకుంది. కానీ రెండో సెట్లో కొకా గాఫ్ గట్టిగా పోరాడింది. ఓసారి సబలెంక సర్వ్‌ను బ్రేక్ చేసింది. సబలెంక సైతం పట్టు వదలకుండా పోరాడినా 6-4తో కొకా గాఫ్ రెండో సెట్‌ను ఖాతాలో వేసుకుంది. టైటిల్ ఫైట్‌ను నిర్ణయాత్మక మూడో సెట్‌కు తీసుకెళ్లింది. ఉత్కంఠభరిత నిర్ణయాత్మక సెట్లో సబలెంక జోరందుకుంది. గాఫ్ సర్వ్‌ను బ్రేక్ చేసింది. విలువైన ఆధిక్యం దక్కించుకుని 6-4తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను.. మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది.

వరుసగా ఇండియన్‌వెల్స్, మయామి ఓపెన్ టైటిల్స్ సాధించిన అరినా సబలెంక.. ఇగా స్వైటెక్ (2022) తర్వాత ఒకే సీజన్‌లో 'సన్‌షైన్ డబుల్' టైటిల్స్ సాధించిన క్రీడాకారిణిగా నిలిచింది. సబలెంక, స్వైటెక్, విక్టోరియ అజరెంక, కిమ్ క్లిస్టర్స్, స్టెఫీగ్రాఫ్‌లు మాత్రమే ఈ ఘనతను సాధించిన వారిలో ఉన్నారు. ఈ ఏడాది డబ్ల్యూటీఏ సీజన్‌లో మూడు టైటిల్స్ సాధించిన సబలెంక.. 24 మ్యాచ్‌ల్లో 23 విజయాలు సాధించింది. ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో వరల్డ్ నం.2 ఎలెనా రిబకినా చేతిలో ఓడిన తర్వాత సబలెంక.. మరో మ్యాచ్‌లో పరాజయం పాలవలేదు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్ తర్వాత సబలెంకను మూడు సెట్లు ఆడించిన తొలి ప్రత్యర్థి కొకా గాఫ్ కావటం గమనార్హం. 'గత కొన్ని నెలలుగా ఏం జరిగిందో వెనక్కి తిరిగి చూసుకునే క్షణం తీరిక లేదు. టెన్నిస్ కోర్టులో నేను సాధించిన ఘనత పట్ల ఎంతో గర్వంగా ఉన్నాను. కొకా గాఫ్ ప్రతి అవకాశం కోసం పోరాడుతుంది. ఫైనల్లో గాఫ్ నమ్మశక్యం కాని రీతిలో ఆడింది. కానీ నేను మానసికంగా ఎంతో దృఢంగా ఉన్నాను. నేను అంతా బాగానే ఆడుతున్నాను, ఒకట్రెండు పాయింట్లు సాధిస్తే సరిపోతుందనే ఆలోచనతో ఉన్నాను' అని సబలెంక తెలిపింది. 22 ఏండ్ల కొకా గాఫ్ సాధించిన రెండు గ్రాండ్‌స్లామ్ విజయాలు సబలెంకను ఓడించి దక్కించుకున్నవే. మయామి ఓపెన్‌లో సబలెంక విజయంతో ఈ ఇద్దరి ముఖాముఖి రికార్డు 6-6తో సమమైంది.

# వారిపై రెండేళ్ల నిషేధం సరిపోదు

## బీసీసీఐకి గావస్కర్ సూచన



**దిల్లీ: ఐపీఎల్ నుంచి చివరి క్షణంలో వైదొలిగే క్రికెటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీసీఐకి మాజీ దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ సూచించారు. వేలంలో ఎంపికైన తర్వాత ఆటగాళ్లు వైదొలగకుండా నిరోధించడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధన బలంగా లేదని అభిప్రాయపడ్డారు. ఈ రూల్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.**

"ఇది చాలా క్లిష్టమైన నిర్ణయం. బెన్ డకెట్ గత యాషెస్ సిరీస్‌లో బాగా ఆడాడు. ది హండ్రెడ్ లీగ్‌లో అతడు రూ. 2 కోట్లు దక్కించుకున్నాడు. అక్కడ మంచి ప్రైస్ రావడంతో ఐపీఎల్ ఛాన్స్ వదిలేసి ఉండొచ్చు. టెస్టు కెరీర్‌పై దృష్టి పెట్టేందుకు రావడం లేదని బయటకు చెప్పి ఉండొచ్చని అర్థమవుతోంది. ఇలాంటి సమస్యలకు బీసీసీఐ చెక్ పెట్టాలి. రెండేళ్ల బ్యాన్ సరిపోదు. అది ఎవరిపైనా ప్రభావం చూపించదు. అందుకే బీసీసీఐ కఠినమైన నిబంధనలు తీసుకురావాలి" అని గావస్కర్ వెల్లడించారు.

### ఇదీ ప్రస్తుత రూల్..

ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధన ప్రకారం.. ఎవరైనా ఓవర్సీస్ ప్లేయర్ అనుమతి లేకుండా వైదొలిగితే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కుటుంబ లేదా వైద్యపరమైన కారణాలు ఉంటే.. ఆ ప్లేయర్లకు బీసీసీఐ అనుమతి ఇస్తుంది. ఎక్కువగా ఇంగ్లాండ్‌కు చెందిన క్రికెటర్లే ఐపీఎల్‌ను వదిలిపెడుతుండటం గమనార్హం.

### ఇంకాస్త సమయం తీసుకోండి..

సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ క్లాసెన్ క్యాచ్ వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దీనిపై గావస్కర్ స్పందిస్తూ.. " థర్డ్ అంపైర్ మరికాస్త సమయం కేటాయిస్తే బాగుంటుంది. సమీక్షించేందుకు తొందరేందుకు? ఫిల్ సాల్ట్ బౌండరీ లైన్‌ను టచ్ చేసినట్లు కొందరికి అనిపించింది. ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు జాగ్రత్త వహించాలి. బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్‌కు ఛాన్స్ రావాలి. అందుకే, నాకు ఈ నిర్ణయం సరిగ్గా అనిపించలేదు" అని గావస్కర్ వెల్లడించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# నాన్న కల కోసం హీరోయిన్‌గా!




సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు డాక్టర్లో? ఇంజనీర్లో? కావాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. ముఖ్యంగా సినిమా రంగుల ప్రపంచం అంటే ఒక రకమైన భయం, అభద్రతా భావం ఉండటం సహజం. కానీ నటి మాళవిక నాయర్ విషయంలో కథ పూర్తిగా భిన్నం. తన తండ్రి కన్న కలనే తన శ్వాసగా మార్చుకుని నేడు టాలీ వుడ్‌లో ప్రతిభావంతమైన నటిగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమా నేపథ్యం లేకపోయినప్పటికీ మాళవిక తండ్రికి వెండితెరపై మెరవాలనే బలమైన కోరిక ఉండేది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన నటుడు కాలేకపోయారు. అయితే తనలో మిగిలిపోయిన ఆ అసంతృప్తిని తన కుమార్తె విజయంలో వెతుక్కున్నారు. తండ్రి ఆశయాన్ని కుమార్తెపై బలవంతంగా రుద్దకుండా ఆమెలోని నటన పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఆమెను ప్రోత్సహించి సరైన మార్గంలో నడిపించారు. చాలామంది తల్లిదండ్రులు సినిమా అంటే వద్దు అని వారించే ఈ రోజుల్లో, మాళవిక తండ్రి ఆమెకు వెన్నుముకగా నిలిచారు. కేరళకు చెందిన బ్యూటీ తెలుగులో -ఎవడే సుబ్రహ్మణ్యం-, -కల్యాణ వైభోగమే- విజేత సహా దాదాపు పది సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి గర్వపడేలా కెరీర్‌ను నిర్మించుకుంటుంది. ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. బయటి వ్యక్తులకు సినిమా గ్లామర్ కనిపిస్తుంది కానీ దాని వెనుక ఉండే శ్రమ, ఒత్తిడి మాళవిక తండ్రికి తెలుసు. అందుకే ఆమె చదువును దెబ్బతినయకుండా సినిమా రంగంలో మెళ కువలు నేర్చుకునేలా ఆయన జాగ్రత్త పడ్డారు. తన తండ్రి తనపై ఉంచిన నమ్మకమే తనను ఈ స్థాయికి చేర్చిందని మాళవిక పలు ఇంటర్వ్యూల్లో ఎమోషనల్‌గా చెప్పుకొచ్చారు. అలాగే అమ్మడు చదువుల్లోనూ మంచి బ్రిలియంట్. పుస్తకాల పురుగు. తనకంటూ ప్రత్యేకమైన లైబ్రరీ కూడా ఉంది. చదవడం కోసమే గంటల పాటు సమయాన్ని కేటాయిస్తుంది. ఎవరికైనా చదవమంటే బోర్ కొడుతుంది. కానీ మాళవికను చదవుకోమంటే? ఆ చదువుకే చిరాకు పుట్టించేలా చదువుతుతుందిట. నేటి తరానికి మాళవిక నాయర్ ప్రయాణం చక్కని ఉదాహరణ. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పిల్లల కృషి తోడైతే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆమె నిరూపించారు. తన తండ్రి కన్న కలని సాకారం చేయడమే కాకుండా తనదైన సహజ సిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లోస్థానాన్ని పదిలం చేసుకుంటుంది. త్వరలో -బైకర్- సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో అమ్మడు శర్వానంద్ కు జోడీగా నటించింది. ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. అలాగే పాన్ ఇండియా లో రిలీజ్ అయిన -కల్కి 2898-లో కూడా మాళవిక నటించింది. -కల్కి 2- లో కూడా మాళవిక పాత్ర ఉంటుందని నమ్ముతుంది. ఎందుకంటే తనలో ట్యాలెంట్ గుర్తించి తొలుత అవకాశం ఇచ్చింది నాగ్ అశ్విన్. అప్పటి నుంచి నాగీ తన ప్రతీ సినిమాలోనూ భాగం చేస్తున్నారు.

# దశాబ్దం తర్వాత మళ్లీ ఆ జోడీ!





నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మరో క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. -వీరసింహారెడ్డి- వంటి భారీ విజయం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో? అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో బాలయ్య కు జోడీగా లేడీ సూపర్ స్టార్ నయనతార మరోసారి నటిస్తోంది. దీంతో ఈజోడీని బాబి ఎలా ఆవిష్కరిస్తాడు? ఎంత అందంగా చూపిస్తాడు? అన్నది చర్చగా మారింది. అలాగే మరో కీలక పాత్రకు పూజాహెగ్డేను కూడా తీసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో గ్లామరస్ బ్యూటీ రాయ్ లక్ష్మీ ఒక కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. ఇది కేవలం అతిథి పాత్ర మాత్రమే కాకుండా? కథను మలుపు తిప్పే అత్యంత శక్తివంతమైన పాత్ర అని వార్తలొస్తున్నాయి. ఆమె ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు సినిమాలో మేజర్ హైలైట్‌గా నిలుస్తాయని, సినిమా గమనాన్ని మార్చే స్థాయిలో ఆమె క్యారెక్టర్ డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. గతంలో బాలకృష్ణ- రాయ్ లక్ష్మీ కలయికలో -అధినాయకుడు- అనే సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మరే సినిమాలను కలిసి నటించలేదు. మళ్లీ దశాబ్దం తర్వాత మళ్ళీ స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అప్పట్లో ఈ జోడీకి మంచి మార్కులే పడ్డాయి. పోటా పోటీగా నటించారు. ఇద్దరి మధ్య సన్నివేశాలు ఎంతో రక్తి కట్టించాయి. అదే నమ్మకంతో గోపీచంద్ మలినేని ఈ కాంబోని సెట్ చేస్తున్నట్లు కని పిస్తుంది. గోపీచంద్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు మంచి ప్రాధాన్యత ఇస్తుంటారు. ఈ సినిమాలో కూడా రాయ్ లక్ష్మీ పాత్రను కేవలం గ్లామర్ కోసమే కాకుండా? నటనకు ప్రాధాన్యత ఉన్న రోల్‌గా మలిచే అవకాశం ఉంది. లక్ష్మీ రాయ్ పాత్రకు సంబంధించి త్వరలో లుక్ టెస్ట్ కూడా నిర్వహించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. నటీనటుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి వీలైనం తర్వగా రెగ్యులర్ షఉటింగ్ మొదలు పెట్టాలని రెడీ అవుతున్నారు. బాలయ్య గత సినిమా -అఖండ2- పాన్ ఇండియాలో రిలీజ్ అయినా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో బాలయ్య సక్సెస్ కొట్టాలనే కసి మీద ఉన్నారు.షఉటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసి ఇదే ఏడాది చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు కుమారుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం బాలయ్య కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే బాగా ఆలస్యమైన నేపథ్యంలో ఇదే ఏడాది తనయుడిని లాంచ్ చేయలని చూస్తున్నారు.

# గ్లామర్ క్వీన్ శోభిత...
## ఎల్ కవర్‌పై కొత్త స్టైల్‌తో సందడి!




గ్లోబల్ బ్యూటీ శోభిత ధూళిపాళ్ల మరోసారి ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వేదికపై తన ముద్ర వేసింది. ప్రతిష్టాత్మకమైన 'ఎల్' (జూరాజు) మ్యాగజైన్ 'ది ఆర్ట్ ఇషఉ్య' కోసం కవర్ స్టార్‌గా మారి అందరి దృష్టిని ఆకర్షించింది. తనదైన స్టైల్, గ్రేస్ మరియు అదిరిపోయే యాటిట్యూడ్‌తో శోభిత చేసిన ఈ ఫోటోషఉట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా మెప్పిస్తున్న ఈ బ్యూటీ గురించి మరిన్ని విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**మ్యాగజైన్ కవర్‌పై మెరుపులు:**

ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్ మ్యాగజైన్ కవర్‌పై కనిపించడం అంటే సామాన్యమైన విషయం కాదు. శోభిత ధూళిపాళ్ల తన అద్భుతమైన పర్సనాలిటీతో ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఈ షఉట్‌లో ఆమె ధరించిన అవుట్‌ఫిట్స్, ఆమె ఇచ్చిన పోజులు చాలా ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ సెన్స్‌తో కూడా శోభిత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుందని ఈ కవర్ పేజీ చూస్తే అర్థమవుతోంది. ఆమె కళ్లలో ఉన్న తీక్షణత, ధరించిన హై-స్లిట్ డ్రెస్ ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

**నటనలో తనదైన ముద్ర:**

శోభిత కేవలం గ్లామర్ డాల్‌గా మిగిలిపోవడానికి ఇష్టపడదు. ఆమె ఎంచుకునే పాత్రలు చాలా లోతుగా, ఆలోచింపజేసేలా ఉంటాయి. "మహిళలు విభిన్నమైన మనస్తత్వాలను కలిగి ఉన్నప్పుడే వారు చాలా ఆసక్తికరంగా కనిపిస్తారు" అని ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపింది.అంటే కేవలం తెరపై కనిపించడం కోసమే కాకుండా, పాత్రలో లీనమై నటించడం తన నైజమని ఆమె చెప్పుకొచ్చింది. 'మేడ్ ఇన్ హెవెన్', 'గూఢచారి', 'మేజర్' వంటి చిత్రాలు ఆమె నటనలోని వైవిధ్యాన్ని ఇప్పటికే చాటిచెప్పాయి.

**ఫ్యాషన్ మరియు ఆర్ట్ పట్ల ఇష్టం:**

ఈ షఉట్ థీమ్ 'ఆర్ట్' కావడంతో, శోభిత తనలోని కళాత్మక కోణాన్ని ఆవిష్కరించింది. తన జీవితంలో క్యూరియాసిటీ అనేది తనను ముందుకు నడిపించే దారి అని ఆమె తెలిపింది. సినిమా అయినా, ఫ్యాషన్ అయినా అందులో కొత్తదనాన్ని వెతకడం ఆమెకు అలవాటు. ఫ్యాషన్ అనేది కేవలం బట్టలు వేసుకోవడం మాత్రమే కాదని, అది ఒక రకమైన భావ వ్యక్తీకరణ అని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె ఫోటోషఉట్‌లు ఎప్పుడూ రొటీన్‌కు భిన్నంగా, చాలా స్పెషల్‌గా ఉంటాయి.

**సోషల్ మీడియాలో వైరల్ ఫోటోలు:**

శోభిత ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే అభిమానుల నుంచి భారీ స్పందన లభించింది. ఇక ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమెకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి పవర్‌ఫుల్ ఫోటోషఉట్‌తో రావడం ఆమె ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ అని చెప్పాలి. కేవలం మన దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో శోభిత క్రేజ్ పెరుగుతోందనడానికి ఈ ఎల్ మ్యాగజైన్ కవర్ ఒక నిదర్శనం.

# హీరోయిన్‌కు లాభాల్లో వాటా..
## నిర్మాత పెద్ద మనసు!





సినీ పరిశ్రమలో అగ్ర హీరోలకు పారితోషికంతో పాటు లాభాల్లో వాటా ఇచ్చే సంప్రదాయం చాలా కాలంగా ఉంది. ఈ విధానం వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం తగ్గుతుందనే ఉద్దేశంతో మహేష్ బాబు వంటి స్టార్లు తమ సొంత బ్యానర్లను నిర్మాణ భాగస్వాములుగా చేర్చుకుంటున్నారు. టాలీవుడ్‌లో అల్లు అర్జున్, బాలీవుడ్‌లో ఖాన్ త్రయం వంటి వారు కూడా ఇదే బాటలో పయనిస్తూ నిర్మాతలకు ఊరటనిస్తున్నారు. అయితే ఒక స్టార్ హీరో స్థాయిలోనే ఇప్పుడు ఒక హీరోయిన్‌కు కూడా లాభాల్లో వాటా దక్కడం భారతీయ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారింది. నిర్మాత దిల్ రాజు తన తదుపరి భారీ ప్రాజెక్ట్ కోసం లేడీ సూపర్ స్టార్నయనతారతో ఇటువంటి ఒక అరుదైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సమాచారం. సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో నయన్ ట్రెండ్ సెట్ చేయబోతోంది. కేవలం పారితోషికం మాత్రమే కాకుండా.. సినిమా వచ్చే లాభాల్లో కూడా వాటా అందుకోనుంది. ఈ రకమైన బిజినెస్ డీల్ ఒక హీరోయిన్ కు దక్కడం భారతీయ సినిమాలో చాలా అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. నయనతార ఒక్కో సినిమాకి 5 నుంచి 10 కోట్లు అందుకుంటున్నారు. ఇప్పుడు ఆ నంబర్‌ను మరింత పెంచినట్లు తెలుస్తోంది. భారీ మొత్తాన్ని రెమ్యూనరేషన్ రూపంలో ఇచ్చి రిస్క్ తీసుకోవడం కంటే.. సినిమా బిజినెస్ .. లాభాల్లో వాటా ఇవ్వడమే మేలని నిర్మాత దిల్ రాజు భావించినట్లు తెలుస్తోంది. ఈ మోడల్ వల్ల అటు నటికీ గౌరవం ..ఇటు నిర్మాతకు కూడా ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. నయనతార వంటి అగ్ర నటి ఈ రేంజ్ డీల్ కుదుర్చుకోవడం ఇప్పుడు ఇతర హీరోయిన్లకు కూడా స్ఫూర్తినిస్తోంది. భవిష్యత్తులో భారీ పారితోషికాలు డిమాండ్ చేసే సమంత, దీపికా పదుకొనే, ఆలియా భట్ వంటి స్టార్ హీరోయిన్లు కూడా ఇదే ప్రాతిపదికన సినిమాలకు సంతకాలు చేసే అవకాశం ఉంది. అయితే ఇటువంటి ఒప్పందాలు అందరు హీరోయిన్లకూ వర్తించవు. తలైవి రేంజు ఇమేజ్ ఉంటేనే ఇది సాధ్యమవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా.. నయనతార క్రేజ్ ఇప్పుడు ఒక అగ్ర హీరో స్థాయికి చేరుకుందని ఈ డీల్ స్పష్టం చేస్తోంది. ఒక పక్క సల్మాన్ ఖాన్ లాంటి స్టార్..మరోపక్క దిల్ రాజు వంటి సక్సెస్ ఫుల్ నిర్మాతతో కలిసి నయన్ చేస్తున్న ఈ ప్రయోగం సక్సెస్ అయితే హీరోయిన్ల పారితోషికాల విషయంలో ఒక కొత్త శకం మొదలవుతుంది. సినిమా రిజల్ట్‌ను బట్టి తన ఆదాయం ఉండేలా ప్లాన్ చేసుకున్న నయన్ అడుగులు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఒక హీరోయిన్ కి లాభాల్లో వాటా ఇవ్వాలనే నిర్మాత ఆలోచన చాలా ఆదర్శవంతమైనది అని కూడా ప్రశంసలు కురుస్తున్నాయి.

# అల్లు అర్జున్ ఇంత గొప్ప డాన్సర్ కావడానికి నేనే కారణం": రాధిక ఫన్నీ కామెంట్స్



సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో నవ్వులు పూయిస్తున్నాయి. అల్లు అర్జున్ ఇంత గొప్ప డ్యాన్సర్ కావడానికి పరోక్షంగా తానే కారణమని ఆమె చమత్కరించారు. ప్రస్తుతం ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న ఒక డ్యాన్స్ రియాలిటీ షోలో ఈ ఆసక్తికర సంభాషణ జరిగింది. షోలో భాగంగా ఒక కంటెస్టెంట్ 'పుష్ప' సినిమాలోని పాటకు అద్భుతంగా డ్యాన్స్ చేశాడు. ఆ ప్రదర్శన చూసిన అనంతరం రాధిక మాట్లాడుతూ.. "అల్లు అర్జున్ అంత మంచి డ్యాన్సర్ అవ్వడానికి కారణం నేనే" అని అన్నారు. దీంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. దీనికి ఆమె వివరణ ఇస్తూ, "చాలా ఏళ్ల క్రితం గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో నేను ఒక సినిమా చేశాను. ఆ సినిమాలో ఒక చిన్న పిల్లాడిని ఎత్తుకుని రైల్వే ట్రాక్‌పై పరుగెత్తే సన్నివేశం ఉంది. ఆ అబ్బాయి ఎవరో కాదు, చిన్నప్పటి అల్లు అర్జున్. బన్నీని అలా ఎత్తుకుని డ్యాన్స్ ఎలా చేయాలో నేనే నేర్పించాను" అంటూ నవ్వుతూ పాత జ్ఞాపకాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం 'పుష్ప' చిత్రాలతో పాన్ ఇండియా స్టార్‌డమ్ అందుకున్న అల్లు అర్జున్, దర్శకుడు అట్లీతో ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సమయంలో రాధిక చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఆమె చేసిన ఫన్నీ కామెంట్స్‌ను అల్లు అర్జున్ అభిమానులు కూడా సరదాగా ఆస్వాదిస్తూ షేర్ చేస్తున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339